/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

అమరావతి
బుధవారం
20-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 257
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

భాద్రపద మాసం, బుధవారం, తిథి : పంచమి మ.02.16 వరకు, నక్షత్రం: విశాఖ, మ:02.58 వరకు, వర్జ్యం: సా.07.04-08.43 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.45-12.33 వరకు, రాహుకాలం: మ.12.09-01.39 వరకు




2

## వైరస్ కలకలం..

15 రోజుల్లో ఏడు చిరుత కూనలు మృత్యువాత!

పిల్లి జాతులపై ఈ వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది



## ఈ బిల్లు మాదే..

మహిళా బిల్లుపై సోనియాగాంధీ స్పందన

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 :** మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదముద్ర వేసిందనే వార్తలపై కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ మంగళవారం స్పందించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్ ట్విట్టర్ వేదికగా ప్రకటించి ఆపై పోస్టును డిలీట్ చేసిన మరుసటి రోజు సోనియా రియాక్టయ్యారు. మహిళా బిల్లుపై ..మిగతా 5లో



## భారత్ చంద్రుణ్ని చేరితే.. పాక్ పక్క దేశాలను అడుక్కుంటోంది

దేశాన్ని గందరగోళ పరిస్థితుల్లో నెట్టివేశారు

పాకిస్థాన్ మాజీ ప్రధాని

**ఇస్లామాబాద్, సెప్టెంబర్ 19 :** భారత్ చంద్రమండలంపైకి వెళ్తుంటే.. పాక్ పక్క దేశాలను అడుక్కుంటోందని పాకిస్థాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ అన్నారు. పాకిస్థాన్ను పాలించిన గత ప్రధానులు అవినీతికి పాల్పడి.. దేశాన్ని గందరగోళ పరిస్థితుల్లో నెట్టివేశారని ఆరోపించారు. పాకిస్థాన్ ప్రధాని ..మిగతా 2లో



## ఏపీ, తెలంగాణ విభజన సరిగ్గా జరగలేదు

ప్రధాని ప్రసంగంతో తెలంగాణ రాష్ట్రానికి అవమానం

రాష్ట్ర అస్తిత్వం, ఆత్మగౌరవాన్ని అవమానించడమే

ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 :** తెలంగాణ అమరవీరులు, వారి త్యాగాలపై పార్లమెంట్లో ప్రధాని నరేంద్ర మోదీ చేసిన అగౌరవ వ్యాఖ్యలు రాష్ట్ర ..మిగతా 5లో

### మంచిమాట

అవసరమైతే మాట్లాడు లేదంటే నిశ్శబ్దంగా ఉండు,
సాధ్యమైనంతవరకు సంభాషణల్లో ఇతరుల ప్రస్తావన వద్దు,
ఉత్తమ సంభాషణలు సిద్ధాంతాల చుట్టూ తిరుగుతాయి,
నీచమైన సంభాషణలు వ్యక్తుల చూట్టూ తిరుగుతాయి.

శుభోదయం



# కరువు నేల సస్యశ్యామలం

సీమ నీటి కష్టాలు తెలిసిన ప్రభుత్వం మనది

చంద్రబాబు పాలనలో రాయలసీమపై కక్ష

మన ప్రభుత్వంలో నీటి ప్రాజెక్టులతో కరువు నేల సుభిక్షం

రాష్ట్రాన్ని దోచుకుని, పంచుకోవటానికే చంద్రబాబు, దత్తపుత్రుడి పొత్తుల కుట్రలు

రూ.224 కోట్ల ఖర్చుతో నిర్మించిన లక్కసాగరం పంప్‌హౌస్ ప్రారంభం

3 నియోజకవర్గాల్లో 77 చెరువులకు జలకళ

రాయలసీమ లిఫ్ట్ పనులు ప్రారంభం

వెలిగొండ ప్రాజెక్ట్‌ను వడివడిగా పూర్తి చేస్తున్నాం

మంచి జరిగి ఉంటేనే మీ బిడ్డకు తోడుగా నిలబడండి

డోన్ బహిరంగసభలో సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

**కర్నూలు, సెప్టెంబర్ 19 (మనం బ్యూరో) :** సీఎం జగన్ కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా కర్నూలు, నంద్యాల జిల్లాల్లో మంగళవారం సీఎం జగన్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. కరువు నేలను సస్యశ్యామలం చేస్తూ రూ.224 కోట్లతో నిర్మించిన లక్కసాగరం పంప్ హౌస్‌ను సీఎం జగన్ ప్రారంభించారు. కర్నూలు జిల్లాలోని కృష్ణగిరి మండలం ఆలంకొండ వద్ద నిర్మించిన లక్కసాగరం పంప్‌హౌస్‌ను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఆ తర్వాత డోన్‌లో జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు. లక్కసాగరం పంప్‌హౌస్ ద్వారా హంద్రీనీవా సుజల స్రవంతి ప్రధాన కాలువ నుంచి సాగు, తాగునీరు సరఫరా కానున్నాయని, దీని ద్వారా డోన్, పత్తికొండ, ఆలూరు, పాణ్యం నియోజకవర్గాల్లో 77 చెరువులు జలకళను సంతరించుకోనున్నాయని సీఎం తెలిపారు. ఈ పంప్‌హౌస్ వల్ల 10,394 ఎకరాలకు సాగు నీరు, 3 నియోజకవర్గాలకు తాగు నీరు అందనుందన్నారు. ఈ కరువు ప్రాంతాలను సస్యశ్యామలం చేసేలా నూతన ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు. లక్కసాగరం కోసం మన ప్రభుత్వం ..మిగతా 2లో

## డీలిమిటేషన్ తర్వాతే మహిళా రిజర్వేషన్లు..!



లోక్ సభ ముందుకు మహిళా బిల్లు..

పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం

ఈనెల 22లోగా ఈ బిల్లు ఆమోదం పొందే అవకాశం

బిల్లుకు 'నారీ శక్తి వందన్ అధినియం' గా నామకరణం

బిల్లును చట్టంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఏకగ్రీవంగా ఆమోదించండి : ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 :** విపక్షాల ఆందోళనల మధ్య మంగళవారం మహిళా రిజర్వేషన్ బిల్లు లోక్ సభ ముందుకు వచ్చింది. పార్లమెంటు కొత్త భవనంలో సమావేశాల తొలి రోజునే న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్ వాల్ ఈ బిల్లును దిగువసభ ముందుకు తీసుకొచ్చారు. పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరక 27 ఏళ్లుగా పెండింగ్‌లో ఉంది బిల్లును. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం దీనిని పార్లమెంట్ ముందుకు తీసుకురావడం ద్వారా మహిళలు రెండున్నర దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కల సాకారమైంది. ఈ మహిళా రిజర్వేషన్ బిల్లు కొత్త పార్లమెంట్ భవనంలో ప్రవేశపెట్టిన మొదటి బిల్లు అని.. జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో విధాన రూపకల్పల నలో మహిళల ..మిగతా 5లో

### సెప్టెంబరు 19.. చరిత్రలో నిలిచిపోతుంది



5

దేశం కోసం మంచి నిర్ణయాలను తీసుకుందాం

కొత్త భవనంలోకి అడుగుపెట్టగానే..
పాత భవనం హుందాతనం తగ్గిపోదు : మోడీ

## చంద్రబాబు భద్రత బాధ్యత ప్రభుత్వానిదే



ఏదైనా లోపం జరిగితే దానికి మేము పూర్తి బాధ్యత వహిస్తాం

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ప్రమేయం లేదని బాబు నిరూపించుకోవాలి

పైడితల్లి ఉత్సవాలపై సమీక్షలో మంత్రి బొత్స

**విజయనగరం, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** టీడీపీ అధినేత చంద్రబాబుకు జైల్లో కల్పించే భద్రతపై పూర్తి బాధ్యత ప్రభుత్వానిదని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఏదైనా లోపం జరిగితే దానికి తాము పూర్తి బాధ్యత వహిస్తామని చెప్పారు. విజయనగరంలో బొత్స మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం కాదని.. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ప్రమేయం లేదని చంద్రబాబు నిరూపించు కోవాలన్నారు. మరోవైపు మహిళా బిల్లుపై ..మిగతా 2లో



## తీర్పు రిజర్వు..

ఈ ఫిర్యాదే ఒక అభూత కల్పన

అరెస్ట్ సమయానికి ఎఫ్ఐఆర్‌లో చంద్రబాబు పేరు లేదు

హైకోర్టులో హరీశ్ సాల్వే వాదనలు


చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై ముగిసిన వాదనలు..

**అమరావతి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు ముగిశాయి. మంగళవారం మధ్యాహ్నం 12గంటల నుంచి ..మిగతా 2లో

## జనసేనకు మళ్లీ గాజు గ్లాసు గుర్తు కేటాయింపు

గ్లాస్ గుర్తును కేటాయించిన ఎన్నికల సంఘానికి కృతజ్ఞతలు

జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్



**న్యూఢిల్లీ/అమరావతి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** జనసేన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి గ్లాస్ గాజు గుర్తును కేటాయించింది. ఈ ఏడాది మే నెలలో కేంద్ర ఎన్నికల సంఘం ఆ పార్టీకి గాజు గ్లాసు గుర్తును తొలగించిన విషయం తెలిసిందే. అయితే తాజాగా గుర్తును మళ్లీ కేటాయించింది. దీంతో ఎన్నికల సంఘానికి జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. 'జనసేన ..మిగతా 2లో

## చంద్రబాబు అరెస్ట్‌పై టీడీపీ నిరసనలు

ఎక్కడిక్కడే అడ్డుకున్న పోలీసులు

నిరసనలపై ఉక్కుపాదం

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ అచ్చెన్నాయుడు

**అమరావతి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా రోడ్డెక్కుతున్న వారిపై పోలీసులు ఆంక్షలు విధిస్తున్నారు. నిరసన కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక పూజలు, పాదయాత్రలు, ర్యాలీలు నిర్వహించాలని టీడీపీ నిర్ణయించింది. మంగళవారం ఆయా నిరసన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్తున్న వారిని పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతలను గృహనిర్బంధం చేశారు. పోలీసుల వైఖరిపై టీడీపీ నేతలు మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ నేతల గృహ నిర్బం.



దాలను టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఖండించారు. సైకో రెడ్డి పాలనలో దేవుడిని చూసే భాగ్యం కూడా లేదా అని ప్రశ్నించారు. జగన్ రెడ్డి.. ..మిగతా 2లో



## శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం జగన్

**తిరుమల, సెప్టెంబర్ 19, (మనం న్యూస్):** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో తొలిరోజైన సోమవారం సీఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తరపున శ్రీవేంకటేశ్వర స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా ముఖ్యమంత్రి శ్రీ బేడి ఆంజనేయ స్వామివారి ఆలయం వద్దకు చేరుకున్నారు. అక్కడి నుండి మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్నారు. టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి, కార్య నిర్వహణాధికారి ఎవి.ధర్మారెడ్డి ..మిగతా 2లో

Follow : @Manamnews | బుధవారం | అమరావతి | 20 09 2023 | www.manamnews.com | epaper.manamnews.com

## వైరస్ కలకలం..

బెంగళూరు, సెప్టెంబర్ 19 : కర్ణాటకలోని బన్నేరఘట్ట బయోలాజికల్ పార్క్‌లో చిరుత కూనల మరణాలు కలకలం రేపాయి. ఇక్కడ 15రోజుల వ్యవధిలోనే ఏడు చిరుత కూనలు మృత్యువాత పడ్డాయి. అత్యంత వేగంగా వ్యాప్తి చెందే ప్రమాదకర అంటువ్యాధి 'ఫీలైన్ పాన్ల్యూకోపెనియా' బారిన పడి అవి చనిపోయినట్లు అధికారులు వెల్లడించారు. గతంలోనే వాటికి టీకాలు వేయించినప్పటికీ.. వైరస్ సోకిందని, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పార్కు అధికారులు తెలిపారు. 'మేం తొమ్మిది చిరుతపులి పిల్లలను సఫారీ ప్రాంతంలోకి విడుదల చేశాం. వాటిలో నాలుగు.. వైరస్ బారినపడి చనిపోయాయి. రెస్క్యూ సెంటర్లోని మరో మూడు కూనలకూ వైరస్ సోకింది. సరైన చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోయింది. చనిపోయిన కూనల వయసు మూడు నుంచి ఎనిమిది నెలల మధ్య ఉంది. ఆగస్టు 22న మొదటిసారి వైరస్ వ్యాప్తిని గుర్తించాం' అని పార్కు ఈడీ చెప్పారు. అయితే, ప్రస్తుతం వైరస్ వ్యాప్తి నియంత్రణలో ఉందన్నారు. 'వైరస్ కట్టడికి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నాం. సీనియర్ పశువైద్యులతో చర్చలు జరిపాం. మొత్తం జంతు ప్రదర్శనశాలలో పరిశుభ్రత చర్యలు చేపట్టాం. రెస్క్యూ సెంటర్‌ను పూర్తిగా శానిటైజ్ చేశాం' అని వివరించారు. ఇదిలా ఉండగా.. 'ఫీలైన్ పాన్ల్యూకోపెనియా' అనే వైరల్ అంటువ్యాధి 'పార్వోవైరస్' వల్ల కలుగుతుందని అధికారులు తెలిపారు. 'పిల్లి జాతులపై ఈ వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. దీని బారిన పడినట్లయితే.. జీర్ణ వ్యవస్థ పూర్తిగా ప్రభావితమవుతుంది. తీవ్రమైన విరేచనాలు, వాంతులు, డీహైడ్రేషన్ లక్షణాలు కనిపిస్తాయి. చివరికి మరణానికి దారి తీస్తాయి. ఇది వేగంగా వ్యాపిస్తుంది. సరైన చికిత్స అందకపోతే ఈ వైరస్ సోకిన జంతువు నాలుగైదు రోజుల్లో చనిపోతుంది' అని వెల్లడించారు.

## భారత్ చంద్రున్ని చేరితే..
## పాక్ పక్క దేశాలను అడుక్కుంటోంది

(మొదటిపేజీ తరువాయి)

నిధులు సమకూర్చండని పక్క దేశాలను అడుక్కుంటున్నారు. మన పక్కనే ఉన్న భారత్.. చంద్రమండలంపైకి వెళ్లింది. జీ20 వంటి ప్రపంచ సమ్మిట్లకు వేదికగా మారింది. పాక్ ఎందుకు సాధించలేదు. ఈ దుస్థితికి కారణం ఎవరు..? వాజ్‌పేయి కాలంలో భారత్ వద్ద నిల్వలు చాలా తక్కువగా ఉండేవి. అదే ప్రస్తుతం వారి నిల్వలు 600 బిలియన్ డాలర్ల వరకు చేరాయి అని లాహోర్ వేదికగా జరిగిన బహిరంగ సభలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లండన్ నుంచి మాట్లాడారు. పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ గత కొన్నేళ్లుగా దిగజారిపోతోంది. పేద ప్రజలకు తిండి పెట్టలేని దుస్థితికి చేరింది. ద్రవ్యోల్బణం రెండంకెల సంఖ్యకు చేరింది. పాకిస్థాన్‌లో పరిస్థితుల్ని చక్కదిద్దడానికి జులైలో ఐఎంఎఫ్‌కు 1.2 బిలియన్ అమెరికా డాలర్లను సమకూర్చింది. నవంబర్ 2019లో, నవాజ్ షరీఫ్‌కు అల్ అజీజియా మిల్స్ అవినీతి కేసులో ఏడేళ్ల జైలు శిక్ష పడింది. వైద్య కారణాలతో దేశం విడిచి యూకేలో నివసిస్తున్నారు. ఈ ఏడాది అక్టోబర్ 21న ఆయన పాకిస్థాన్‌కు తిరిగి వస్తానని ప్రకటించారు. లాహోర్కు రాక ముందే ఆయనకి రక్షిత బెయిల్ మంజూరు చేస్తామని పీఎంఎల్-ఎన్ పార్టీ చెబుతోంది. యూకే నుంచి తిరిగి వచ్చి వచ్చే ఎన్నికల్లో పార్టీని ముందుండి నడిపించనున్నారని పార్టీ నాయకులు ఇప్పటికే స్పష్టం చేశారు.

## భారత్-కెనడా మధ్య ముదిరిన ఖలిస్థానీ చిచ్చు

### కెనడాకు గట్టి బదులు..

- ఆ దేశ రాయబారిపై భారత్ వేటు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 : భారత్, కెనడా మధ్య ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ నేత హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ హస్తం ఉందని ఆరోపించిన కెనడా.. ఆ దేశంలోని మన రాయబారిపై బహిష్కరణ వేటు వేసిన విషయం తెలిసిందే. ఈ చర్యను తీవ్రంగా ఖండించిన భారత్.. కెనడాకు గట్టిగా బదులిచ్చింది. భారత్‌లోని కెనడా దౌత్యవేత్తను బహిష్కరించింది. ఈ మేరకు విదేశాంగ శాఖ వెల్లడించింది. భారత్‌కు కెనడా హైకమిషనర్ అయిన కామెరూన్ మెక్కేకు కేంద్ర విదేశాంగ శాఖ మంగళవారం సమన్లు జారీ చేసింది. దీంతో ఈ ఉదయం ఆయన ఢిల్లీలోని సౌత్‌బ్లాక్‌లో గల విదేశాంగ శాఖ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. ఈ క్రమంలోనే భారత్లోని సీనియర్ కెనడియన్ దౌత్యవేత్తను బహిష్కరిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని విదేశాంగ శాఖ.. కెనడా హైకమిషనర్‌కు తెలిపింది. ఐదు రోజుల్లోగా ఆ దౌత్యవేత్త దేశాన్ని వీడి వెళ్లిపోవాలని స్పష్టం చేసింది. మన అంతర్గత వ్యవహారాల్లో కెనడా దౌత్యవేత్తల జోక్యం, భారత వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న కారణంగా ఆదౌత్యవేత్తను బహిష్కరించాం అని విదేశాంగ శాఖ వెల్లడించింది. ఇదిలా ఉండగా.. ఈ ఉదయం విదేశాంగ కార్యాలయానికి వచ్చిన కెనడా హైకమిషనర్ కామెరూన్.. మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించారు. ఆఫీసు నుంచి బయటకు వచ్చిన ఆయన్ను విలేకరులు ప్రశ్నించేందుకు ప్రయత్నించగా.. కామెరూన్ వారిని పట్టించుకోకుండా వేగంగా వెళ్లిపోయారు. ఈ ఏడాది జూన్‌లో హర్దీప్ సింగ్ నిజ్జర్ (45) కెనడాలో హత్యకు గురయ్యాడు. ఈ హత్య వెనుక భారత ప్రభుత్వ ఏజెంట్ల పాత్ర ఉండొచ్చని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో నిన్న ఆ దేశ పార్లమెంట్ వేదికగా అనుమానాలు వ్యక్తం చేశారు. అనంతరం కొద్ది గంటలకే కెనడాలో భారత రాయబారిపై బహిష్కరణ వేటు పడింది.

### భారత్‌ను రెచ్చగొట్టే ఉద్దేశం లేదు

- కానీ కొన్ని ప్రశ్నలకు మాకు సమాధానాలు కావాలి : కెనడా ప్రధాని ట్రూడో

ఒట్టావా, సెప్టెంబర్ 19 : ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు, భారత ప్రభుత్వ ఏజెంట్లకు మధ్య సంబంధం ఉందని ఆరోపించిన వ్యవహారంలో భారత్‌ను రెచ్చగొట్టేందుకు ప్రయత్నించడం లేదని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో మంగళవారం అన్నారు. భారత ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఈ అంశాన్ని తీసుకుంది.. కానీ ఇండియాను రెచ్చగొట్టడం మా ఉద్దేశం కాదు. కానీ కొన్ని ప్రశ్నలకు మాకు సమాధానాలు కావాలి ఖలిస్థానీ అంశంలో కెనడా ప్రధాని ట్రూడో వివాదాస్పద వ్యాఖ్యల అనంతరం భారత ప్రభుత్వం చాలా సీరియస్ కామెంట్లు చేసింది. అందుకే కెనడా ప్రధాని మళ్లీ స్పందించినట్లు స్పష్టం అవుతోంది. కెనడియన్ పౌరుడు హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసులో భారత ప్రభుత్వ ఏజెంట్లకు సంబంధం ఉందని ప్రధాని జస్టిన్ ట్రూడో వివాదాస్పద ఆరోపణలు చేశారు. ఇంతేకాకుండా కెనడాలో ఉన్న ఇండియన్ దౌత్య అధికారిని బహిష్కరించారు. ఈ పరిణామాలను భారత్ సీరియస్‌గా తీసుకుంది. భారత్‌లో ఉన్న కెనడా దౌత్య అధికారిని కూడా బహిష్కరించింది. దేశం విడిచి వెళ్లాలని గడువు విధించింది.



(మొదటిపేజీ తరువాయి)

# కరువు నేల సస్యశ్యామలం



రూ.224 కోట్లు ఖర్చు చేసిందని, రైతుల మంచి చేసేందుకు ముందుంటామని పేర్కొన్నారు. నీటి విలువ, రాయలసీమ నీటి కష్టాలు తెలిసిన ప్రభుత్వం కాబట్టే అధికారంలోకి వచ్చిన వెంటనే సాగునీరు, తాగునీరు అందించే చర్యలు తీసుకున్నామని సీఎం స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు ఎన్నికలకు 4 నెలలకు ముందు జీవోలు, శంకుస్థాపనలు చేశారని, ప్రాజెక్ట్ కోసం భూమిని కూడా కొనుగోలు చేయలేదని, కేవలం టెంకాయలు కొట్టడానికి ఏదో నామ మాత్రంగా 8 ఎకరాలు కొనుగోలు చేశారని సీఎం విమర్శించారు. గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి పత్తికొండ నియోజకవర్గంలోని 27 గ్రామాలకు, కష్ణగిరి మండలంలోని 55 గ్రామాలకు, డోన్ మున్సిపాలిటీ, పత్తికొండ ప్రాంతాలకు తాగునీరు అందిస్తోందని సీఎం తెలిపారు. నీటి కొరత సమయంలో కర్నూలు నుంచి నీటిని సరఫరా చేస్తున్నారని చెప్పారు. ఇన్ని రకాలుగా ఉపయోగపడే గాజులదిన్నె ప్రాజెక్టు సామర్థ్యాన్ని 4.5 టీఎంసీల నుంచి 5 టీఎంసీలకు మన ప్రభుత్వం వచ్చాక పెంచిందని పేర్కొన్నారు. హంద్రీనీవా ప్రధాన కాల్వ నుంచి తూము నిర్మించి గ్రావిటీ ద్వారా ఈ ప్రాజెక్టుకు నీళ్లు కేటాయించే పనులు పూర్తి చేశామన్నారు. చంద్రబాబు తొమ్మిదేళ్ల సీఎంగా ఉండి హంద్రీనీవాకు ఖర్చు చేసింది కేవలం రూ.13కోట్లు అయితే.. మహానేత వైయస్ఆర్ ముఖ్యమంత్రి అయ్యాక రూ.6వేల కోట్లతో కాల్వను నిర్మించారని గుర్తు చేశారు. ఈ రోజు ఆ ప్రధాన కాల్వపై తుములు పెట్టి లిఫ్టుల ద్వారా నీరు చెరువులకు తీసుకువెళ్తున్నామని చెప్పారు. ప్రస్తుత కాలంలో వాతావరణ మార్పులు ఎలా జరుగుతున్నాయో చూస్తున్నామని, పడితే ఒకేసారి కుంభవర్షం కురుస్తుందని ఆ సమయంలో నీరు స్టోర్ చేసుకోలేకపోతే.. వరదలు వచ్చే రోజులు కూడా తక్కువేనని, ఈ మార్పులను పరిగణలోకి తీసుకొని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 44 వేల క్యూసెక్కుల నుంచి 80 వేల క్యూసెక్కులకు తీసుకెళ్తు అడుగులు పడుతున్నాయని తెలిపారు. అధికారంలోకి రాగానే రాయలసీమ లిఫ్ట్ పనులు ప్రారంభించాం.. వెలిగొండ ప్రాజెక్ట్‌ను వడివడిగా పూర్తి చేస్తున్నాం. కరువుతో ఉన్న ప్రకాశం జిల్లాను పట్టించుకునే నాథుడు లేడుని మన కళ్లెదుటే వెలుగొండ ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయని సీఎం తెలిపారు. గతంలో దివంగత నేత హయాంలో ఒక్కటో టన్నల్ 12 కిలోమీటర్లు పూర్తి అయ్యాయని, 2వ టన్నల్‌లో 8 కిలోమీటర్లు పూర్తి చేశారని చెప్పారు, చంద్రబాబు ఈ ప్రాజెక్టును పట్టించుకోలేదని విమర్శించారు. మీ బిడ్డ ముఖ్యమంత్రి అయ్యాక వేగంగా పనులు జరుగుతున్నాయని, అక్టోబర్ నెలలో 1వ టన్నల్ పనులు పూర్తి చేసి ప్రారంభించి జాతికి అంకితం చేస్తానని సీఎం వెల్లడించారు. మీ బిడ్డ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ జరిగిన మంచిని గమనించండి. మీ బిడ్డ అధికారంలోకి రాకముందు.. చంద్రబాబు పాలనలో రాయలసీమ ప్రాజెక్టుల గురించి ఆలోచన చేయండి, చిత్రావతి, పైడిపాలెం, బ్రహ్మంసాగర్, గండికోట ప్రాజెక్టులకు నీరు ఇవ్వలేని పరిస్థితి ఉంది ఆవేదన వ్యక్తం చేశారు. మీ బిడ్డ ముఖ్యమంత్రి అయ్యాక ప్రతి ప్రాజెక్టు కెపాసిటి పెంచామని, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇచ్చి పూర్తి స్థాయిలో నీటిని నింపుతున్నాని, గతానికి ఇప్పటికి మధ్య ఉన్న తేడాను గమనించాలని ప్రజలను కోరారు. ఈ రోజు ప్రభుత్వ స్కూళ్లన్నీ ఇంగ్లీష్ మీడియం స్కూళ్లు అయ్యాయి. ఐఎఫ్‌బీ ప్యానల్స్ వచ్చాయి. 8వ తరగతి పిల్లలకు ట్యాబ్‌లు ఇస్తున్నారు. నాడు-నేడుతో మార్పులు జరుగుతున్నాయి. మనం ఎప్పుడు చూడని విధంగా విలేజ్ క్లినిక్స్‌లు, మారిపోయిన పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఆసుపత్రులు కనిపిస్తున్నాయి. 17 కొత్త మెడికల్ కాలేజీలు కనిపిస్తున్నాయి. 53 వేల మంది డాక్టర్లు, సిబ్బందిని నియమించాం. ఆరోగ్య సురక్ష పేరుతో ప్రతి ఇంటికి వస్తున్నారు. ఉచితంగా టెస్టులు చేయించి మందులు ఇచ్చే కార్యక్రమం జరుగుతుంది. వ్యవసాయ రంగంలో ఆర్‌బీకేలు మిమ్మల్ని చేయిపట్టుకుని నడిపిస్తున్నారు. ఈ-క్రాప్ నమోదు జరుగుతుంది. పంటల కొనుగోలు జరుగుతుంది.

**దోచుకోవడం, పంచుకోవటం..**

చంద్రబాబు నమ్మకం అతని పాలన కాదు, చంద్రబాబు నమ్మకం దత్తపుత్రుడు, ఎల్లో మీడియా. చంద్రబాబు ఉద్దేశం కేవలం దోచుకోవడం, పంచుకోవటం తినటం మాత్రమే. దానికి దత్తపుత్రుడికి పంచిపెట్టడం మినహా మరేం జరిగింది. ప్రశ్నిస్తా అని వచ్చిన వ్యక్తి ఎందుకు ప్రశ్నించటంలేదు. ఎల్లో మీడియ ఎందుకు నిజాన్ని చూపించటం లేదు. చంద్రబాబు కుట్రలు, కుతాంత్రాలతో దుర్మార్గమైన పాలన చేశారు. రానున్న రోజుల్లో వీరు మర్ని అబద్దాలతో మీ ముందుకు వస్తారు, నమ్మవద్దు. అందరికీ సామాజికన్యాయం అందించటమే మన ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం.

**ప్రతి అడుగులోనూ కూడా చెయ్యి పట్టుకుని నడిపిస్తున్నాం: సీఎం**

సామాజిక న్యాయంలో మన ప్రభుత్వానికి ఎవరు సాటిలేరని, అబద్ధాలు నమ్మవద్దని, మోసాలు, అబద్ధాలు రాబోయే రోజుల్లో ఇంకా ఎక్కువవుతాయని సీఎం పేర్కొన్నారు. మనకు ఎల్లో మీడియా, దత్తపుత్రుడులేని. తాను నమ్ముకున్నది.. మంచి చేయడం, ఆ మంచి మీ ఇంట్లో జరిగితే మీ బిడ్డకు తోడుగా నిలబడాలని సీఎం పిలుపునిచ్చారు. గతానికి, ఇప్పటికీ తేడా గమనించాలని కోరారు. దేవుడి దయ వల్ల మీకు ఇంకా మంచి చేసే పరిస్థితులు రావాలని, దేవుడి ఆశీస్సులతో మీకు ఇంకా మంచి జరగాలని మనసారా కోరుకుంటూ సీఎం జగన్ సెలవు తీసుకున్నారు.

# చంద్రబాబు భద్రత బాధ్యత ప్రభుత్వానిదే

(మొదటిపేజీ తరువాయి)

బొత్స స్పందించారు. కేంద్రం ప్రతిపాదించిన ఆ బిల్లుకు తమ ప్రభుత్వం పూర్తిగా మద్దతిస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం స్థానాలు కేటాయించిన ఘనత తమదని చెప్పారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు భద్రత విషయంలో పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. అక్టోబర్ నెలలో జరగనున్న విజయనగరం శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం, విజయనగరం ఉత్సవాల నిర్వహణపై మంత్రి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ.. చంద్రబాబు భద్రత విషయంలో ఏ లోపం జరిగినా తాము బాధ్యత వహిస్తామన్నారు. ప్రభుత్వంపై ఆరోపణలు చేయకుండా స్కిల్ డెవలప్మెంట్ కేసులో తన ప్రమేయం లేదని చంద్రబాబు నిరూపించుకోవాలని మంత్రి సూచించారు. పైడితల్లి సిరిమాను జాతరను ఈ ఏడాది ఘనంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. అధికారులు అందరూ సొంత పండుగగా భావించాలన్నారు. నిర్దిష్ట సమయానికే సిరిమాను మొదలయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. సిరిమాను జాతర ఆలస్యం కాకుండా ముందుగానే అన్ని విధాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భగా పలువురు పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. పార్లమెంటులో కేంద్రం తెస్తున్న మహిళా బిల్లు విషయంపైనా మంత్రి బొత్స స్పందించారు. కేంద్రం ప్రతిపాదిస్తున్న మహిళా బిల్లుకు వైసీపీ అండగా నిలుస్తుందని బొత్స వెల్లడించారు. ఇప్పటికే రాష్టంలో వైసీపీ సర్కార్ మహిళలకు స్థానిక సంస్థల్లో 50 శాతం సీట్లు కేటాయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. జైలులో చంద్రబాబు భద్రత విషయంపై ఆ పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై పాత్రికేయులు ప్రశ్నించడగా బొత్స సమాధానమిచ్చారు. చంద్రబాబు భద్రత బాధ్యత పూర్తిగా ప్రభుత్వానిదే అన్నారు. ఏదైనా లోపం జరిగిన పూర్తి బాధ్యత వహిస్తామని మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. 2005లో జరిగిన వోక్స్ వ్యాగన్ కేసు విషయంలో వచ్చిన ఆరోపణలపై అప్పట్లో సీబీఐ విచారణ జరిపించామని చెప్తూ.. ఆ విచారణలో బాధ్యులపై చర్యలు తీసుకుని నిధులను సైతం రికవరీ చేశామన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో కూడా చంద్రబాబు తన తప్పు లేదని నిరూపించుకోవాలని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. చంద్రబాబు భద్రత విషయంలో ఎదురవుతున్న విమర్శలపై వైసీపీ ప్రభుత్వం తరఫున ఇప్పటికే పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించారు. అలాగే జైలు తాజా ఇన్ ఛార్జ్‌గా నియమించిన డీఐజీ రవికిరణ్ సైతం వివరణ ఇచ్చారు. అయినా టీడీపీ నేతల విమర్శల దాడి ఆగడం లేదు. ఈ నేపథ్యంలో మంత్రి బొత్స సత్యనారాయణ తాజా వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది. చంద్రబాబు భద్రతపై తనకు భయంగా ఉందని ఆయన సతీమణి భువనేశ్వరి గతంలో ఆవేదన వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం జైలులో ద్రబాబును భువనేశ్వరి, లోకేశ్, బ్రాహ్మణి కలిశారు అనంతరం జైలు వద్ద భువనేశ్వరి మీడియాతో మాట్లాడుతూ... చంద్రబాబు భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు నిర్మించిన భవనంలోనే ఆయన్ను తీసుకెళ్లి పెట్టారని, చంద్రబాబును వీడి బయటకు వస్తుంటే తన మనసు చలించిందన్నారు. చంద్రబాబు ఆరోగ్యం బాగానే ఉందని, చన్నీళ్ల స్నానం చేయాల్సి వస్తోందని భువనేశ్వరి కన్నీటి పర్యంతమయ్యారు.

## శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం జగన్

(మొదటిపేజీ తరువాయి)

స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి ధ్వజ స్తంభానికి నమస్కరించుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. వకుళామాత, విమాన వేంకటేశ్వరస్వామి, భాష్యకార్ల సన్నిధి, యోగ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదమంత్రోచ్ఛారణతో వేద పండితులు ఆశీర్వదించారు. శ్రీవారి తీర్థప్రసాదాలు, శ్రీ వేంకటేశ్వర స్వామివారి కళంకారీ చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కొట్టు సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్, రోజా, టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, బోర్డు సభ్యులు యానాదయ్య, ఎమ్మెల్సీలు సిపాయి సుబ్రహ్మణ్యం, భరత్, ఎమ్మెల్యేలు కొడాలి నాని, బియ్యపు మధుసూదన్ రెడ్డి, మేడా మల్లికార్జున రెడ్డి, మధుసూదన్ యాదవ్, ఈవో ఎవి.ధర్మారెడ్డి, కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ డికె.బాలాజి, జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, తిరుపతి కార్పొరేషన్ కమిషనర్ హరిత, సివిఎస్వో నరసింహకిషోర్, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తీర్పు రిజర్వు!

(మొదటిపేజీ తరువాయి)

దాదాపు ఐదు గంటల పాటు వాదనలు హోరాహోరీగా కొనసాగాయి. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం ఉన్నత న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది. ఈ కేసులో ఇరు పక్షాల తరపున మొత్తం ఐదుగురు న్యాయవాదులు వాదనలు వినిపించారు. సుదీర్ఘంగా కొనసాగిన వాదనల్లో పలు కీలక అంశాలను న్యాయవాదులు కోర్టులో ప్రస్తావించారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ, అసలు ఈ కేసులో అవకతవకలు జరిగాయా? లేదా? డబ్బులు పోయాయని ఒకవైపు సీఐడీ ఆరోపిస్తున్నప్పటికీ.. అసలు ఆ డబ్బు ఎక్కడికి వెళ్లిందో ఆధారాలు చూపకపోవడం, నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఇప్పటికీ తెరిచే ఉండటం, వాటిలో యువతకు శిక్షణ సైతం కొనసాగుతున్న పరిస్థితులను కోర్టుకు వివరించారు. ఎన్నికల వేళ కావాలనే కుట్రపూరితంగా ఈ కేసులో చంద్రబాబును ఇరికించారని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో ఫిర్యాదే ఓ అభూత కల్పన అని, ఎఫ్ఐఆర్ చట్టవిరుద్ధంగా ఉందంటూ చంద్రబాబు తరపు న్యాయవాదులు హరీశ్ సాల్వే, సిద్ధార్థ్ లూథ్రా హైకోర్టు ధర్మాసనం ముందు తమ వాదనలు వినిపించారు. మరోవైపు, అటు ప్రభుత్వం తరపు న్యాయవాదులు ప్రధానంగా షెల్ కంపెనీల ద్వారా నగదు వెళ్లిందని.. ఆ డబ్బంతా ఎక్కడికి వెళ్లిందో పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టాల్సి ఉందని బెంచ్ ముందు వాదనలు వినిపించారు. ఈ దశలో కోర్టులు కలుగజేసుకోరాదన్నారు. ఈ కేసులో చంద్రబాబుకు 17ఏ వర్తించదని వాదించారు. కార్పొరేషన్ సంబంధించి న్యాయవాదులు కౌంటర్ దాఖలు చేయాలని.. వాళ్లను సైతం చేర్చుకొనేందుకు మరో వారం రోజులు గడువు ఇవ్వాలని కోరారు. అన్ని వాదనలు ఈరోజే పూర్తిచేయాలని ఒక దశలో బెంచ్ అనడంతో కౌంటర్ వాదనలు ఈరోజే వినిపించడంతో ఇరువైపుల వాదనలు ముగిశాయి. దీంతో చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది.

**ఏసీబీ కోర్టులో పిటిషన్లపై విచారణ 21కి వాయిదా**

చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో తీర్పు రిజర్వులో ఉన్నందున అటు ఏసీబీ న్యాయస్థానంలో సీఐడీ దాఖలు చేసిన చంద్రబాబు కస్టడీ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. చంద్రబాబు బెయిల్, మధ్యంతర బెయిల్ పిటిషన్లపైనా విచారణ వాయిదా పడింది. పిటిషన్లపై విచారణను ఈ నెల 21కు ఏసీబీ కోర్టు వాయిదా వేసింది. హైకోర్టులో చంద్రబాబు క్వాష్ పిటిషన్ విచారణ దృష్ట్యా విచారణ వాయిదా పడింది.

# చంద్రబాబు అరెస్ట్‌పై టీడీపీ నిరసనలు

(మొదటిపేజీ తరువాయి)

అరచేతిని అడ్డుపెట్టి సూర్యుడిని ఆపలేవని గుర్తుంచుకో అని అచ్చెన్న వ్యాఖ్యానించారు. జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేసిన చంద్రబాబుపై జగన్ అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టించారని మండిపడ్డారు. చంద్రబాబు నిర్దోషిగా బయటకు రావాలని భగవంతుడిని ప్రార్థించేందుకు ఆలయాలకు వెళ్తున్న టీడీపీ నేతలను పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. వారు ఏం తప్పు చేశారని గృహ నిర్బంధాలు చేస్తున్నారని అచ్చెన్నాయుడు నిలదీశారు. 'దేవుడికి బాధలు చెప్పే స్వేచ్ఛ కూడా జగన్ పాలనలో లేదనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలన్నారు. చంద్రబాబు అరెస్ట్ జరిగినప్పటి నుంచి టీడీపీ నేతలను గృహనిర్బంధం చేస్తూనే ఉన్నారు. మీ అరాచకాలు బయటపడతాయని భయమా? మా వాళ్లు చేసిన తప్పేంటి? ఎక్కడైనా విధ్వంసాలకు, చట్ట వ్యతిరేక కార్యాకలాపాలకు పాల్పడ్డారా? పోలీసులు చట్టాలను అతిక్రమించి వ్యవహరిస్తున్నారు. హద్దులు దాటి అణచివేతకు గురిచేస్తున్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి పైశాచికానందం పొందుతున్న వైసీపీ నేతల మాటల్ని పోలీసులు వినొద్దు. చంద్రబాబు కోసం అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా రోడ్లపైకి వస్తుంటే వారిని అడ్డుకోవడం దేనికి సంకేతం? ఎన్నికలు దగ్గర పడుతున్నా.. రాజారెడ్డి రాజ్యాంగాన్నే అమలు చేస్తామంటే చూస్తూ ఊరుకోం' అని అచ్చెన్న అన్నారు. గుంటూరులో ర్యాలీ నిర్వహించి పూజలు చేయాలని టీడీపీ నేతలు ఏర్పాట్లు చేశారు. అయితే నిరసనలకు అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకుంటున్నారు. శారదా కాలనీ ఆర్చ్ సెంటర్ నుంచి నాజ్ సెంటర్‌కు వెళ్లే దారిలో భారీగా బలగాలు మోహరించారు. బారికేడ్లు ఏర్పాటు చేశారు. రోడ్డుపైకి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టీడీపీ నేతలు నక్కా ఆనంద్‌బాబు, డేగల ప్రభాకర్, నన్నపనేని రాజకుమారి, జీవీ ఆంజనేయులును గృహనిర్బంధం చేశారు. ప్రజాస్వామ్య హక్కులను హరిస్తున్నారని టీడీపీ నేతలు మండిపడ్డారు. చంద్రబాబుకు బెయిల్ రావాలని ప్రార్థించే హక్కు కూడా లేదా అని నిలదీశారు. ఎన్ని ఆంక్షలు విధించినా ర్యాలీకి వెళ్లి తీరుతామని స్పష్టం చేశారు. చంద్రబాబు అరెస్ట్‌ను నిరసిస్తూ వైఎస్ఆర్ జిల్లా ఒంటిమిట్టలో పాదయాత్రకు సిద్ధమైన టీడీపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. ఒంటిమిట్ట మండలం కొత్తమాధవరం నుంచి రామాలయం వరకు పాదయాత్రకు సిద్ధమవగా.. అనుమతి లేదంటూ కడప డీఎస్పీ షరీఫ్ అభ్యంతరం తెలిపారు. దీంతో కడప రేణిగుంట రహదారిలో టీడీపీ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ విశాఖ జిల్లా సింహాచలంలో పూజలు చేసేందుకు వెళ్తున్న టీడీపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. కొండపైకి వెళ్లేందుకు అనుమతి లేదంటూ కిందనే నేతలను అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. చంద్రబాబు క్షేమంగా జైలు నుంచి విడుదల కావాలంటూ సింహాద్రి అప్పన్నకు మొక్కుకునేందుకు వెళ్తే ఆంక్షలు ఏంటని మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్నా చేయటానికి రాలేదని.. దర్శనానికి వస్తే అడ్డగింతలు ఏంటని నిలదీశారు. కొండపై 144 సెక్షన్ ఉందా? అంటూ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం బండారు సత్యనారాయణమూర్తి, పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరితో పాటు ఇతర నేతలను బలవంతంగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. శ్రీకాకుళం ఏడురోడ్ల కూడలి నుంచి అరసవల్లి వరకు పాదయాత్రకు టీడీపీ నేతలు పిలుపునిచ్చారు. ఈనేపథ్యంలో టీడీపీ కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, కూన రవికూమార్, మాజీ ఎమ్మెల్యేలను గృహనిర్బంధం చేశారు. నందిగామలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను కూడా హౌస్ అరెస్ట్ చేశారు.

అన్నవరం సత్యదేవుని సన్నిధికి టీడీపీ శ్రేణుల పాదయాత్రగా వెళ్లారు. మెట్టుమెట్టుకు హారతివెలిగిస్తూ నేతలు, కార్యకర్తలు కొండపైకి చేరుకున్నారు. చంద్రబాబు త్వరగా విడుదల కావాలని.. ఆయన ఆరోగ్యంగా ఉండాలని పూజలు చేశారు. టీడీపీ నాయకులు జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్, వనమాడి కొండబాబు, చిక్కాల రామచంద్రరావు, వరుపులసత్యప్రభ, యనమలకృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్ట్‌పై చెన్నైలో మహిళలు, ఐటీ ఉద్యోగులు నిరసనకు దిగారు. ఆయన అరెస్ట్ అక్రమమని.. వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల్లో ఉండాల్సిన నాయకుడిని జైల్లో పెటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. చంద్రబాబు అరెస్ట్‌ను నిరసిస్తూ తెలంగాణలోని సంగారెడ్డిలో టీడీపీ బైక్ ర్యాలీ నిర్వహించింది. జడ్పీ మాజీ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. టీడీపీ కార్యకర్తలు నల్ల టీషర్టులు ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. చంద్రబాబు క్షేమం కోరుతూ కూకట్‌పల్లిలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో సుదర్శన హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందమూరి సుహాసిని పాల్గొన్నారు.

## జనసేనకు మళ్లీ గాజు గ్లాసు గుర్తు కేటాయింపు

(మొదటిపేజీ తరువాయి)


పార్టీకి ఎన్నికల గుర్తుగా మరోసారి గ్లాసును కేటాయించినందుకు ఎన్నికల సంఘానికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు'' అంటూ పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు. దేశవ్యాప్తంగా 26 రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన పార్టీల వివరాలను ప్రకటించిన సందర్భంలో జనసేన గ్లాస్ గుర్తును కోల్పోయింది. అప్పుడు గాజు గ్లాసు గుర్తును ఎన్నికల సంఘం ఫ్రీ సింబల్ చేసింది. వచ్చే ఎన్నికల్లో టీడీపీ-జనసేన పార్టీలు కలిసి పోటీ చేయనున్నాయి.

తిరుపతి
www.manamnews.com
epaper.manamnews.com
బుధవారం | అమరావతి
20 | 09 | 2023
Follow :
@Manamnews
మనం
3

# ఎస్ఎస్ఆర్ 2024 వెరిఫికేషన్ ఆఫ్ ఎలక్టరోల్స్ పక్కాగా చేపట్టాం

- జెసి

తిరుపతిటౌన్, సెప్టెంబర్ 19, మనం న్యూస్: 2024 ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణకు సంబంధించి జిల్లాలో 'రీ వెరిఫికేషన్ ఆఫ్ ఎలెక్టోర్స్, ఫామ్ 6,7,8 డిస్పోజల్స్, హౌస్ టు హౌస్ సర్వే, డూప్లికేట్, డెత్ ఎలెక్టోరల్స్ వంటివి పక్కగా చేపడతున్నామని నిర్దేశించిన సమయానికి పూర్తి చేయనున్నామని జాయింట్ కలెక్టర్ డి.కె.బాలాజీ వివరించారు. మంగళవారం ఉదయం 2024 ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో, జేసి లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా జిల్లా కలెక్టరేట్ నుండి జెసి, ఇఆర్ ఓలు , అధికారులు పాల్గొన్నారు. జెసి ఎస్ ఎస్ ఆర్ 2024 పై వివరిస్తూ ఎన్నికల కమిషన్ సూచనల మేరకు





జిల్లలో 1754334 ఓటర్లకు సంబంధించి డు ప్లికేట్ ఓటర్స్ 4363, అడ్రస్ మార్పులు 33093, డెత్ ఓటర్లు 28,153 గా ఇంటింటి సర్వేలో గుర్తించి అందుకు సంబంధించి ఫారాలను సేకరించామని ఇ.ఆర్.ఓ. నెట్ లో అప్ డేట్ చేస్తున్నామని వివరించారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం అనంతరం ఈ నెల 22 న ఎన్నికల కమిషన్ కు సమర్పిస్తామని తెలిపారు. ఫేస్ 2 ఓటర్ కార్డులు స్పీడ్ పోస్ట్ ద్వారా 31,763 పంపిచడం జరిగిందని అందులో 71 పోస్టల్ ద్వారా తిరిగి రావడం జరిగిందని మరోసారి పరిశీలించి నిర్ణయం తీసుకోనున్నామని వివరించారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ పెంచల కిషోర్, నగరపాలక కమిషనర్ హరిత, ఆర్డిఓలు కనకనరసా రెడ్డి, కిరణ్ కుమార్, చంద్రముని, రామారావు, ఎస్.డి.సిలు శ్రీనివాసులు, కోదండరామి రెడ్డి, ఎన్నికల తహసిల్దార్ సురేష్, ఇ డి టి లు పాల్గొన్నారు.

## పెద్దకన్నలిలో వేడుకగా వినాయక చవితి

- లడ్డు వేలం పాటలో రూ.84000తో దక్కించుకున్న చిన్న గుర వారెడ్డి



తొట్టం బేడు, సెప్టెంబర్ 19, మనం న్యూస్ : మండలం లోని పెద్ద కన్నలి గ్రామంలోవినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం రాత్రి పెద్ద కన్నలి యూత్ ఆధ్వర్యంలో వినాయకుని గ్రామోత్సవం నిర్వహించారు. మంగళవారం ఉదయం ఉట్టి ఉత్సవం నిర్వహించగా యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం వినాయకుని లడ్డూ వేలం పాట నిర్వహించారు.గ్రామానికి చెందిన చిన్న గురవారెడ్డి రూ, 84000వేలతో అధికంగా పాట పాడి లడ్డును దక్కించుకున్నాడు.వేడుకల్లో గ్రామపెద్దలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తుమ్మలగుంట కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాల్లో భద్రత కట్టుదిట్టం

- చంద్రగిరి డీఎస్పీ యశ్వంత్ సూచన



తిరుపతి రూరల్, సెప్టెంబర్ 19, మనం న్యూస్: తిరుమల తరహాలో తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట క్షేత్రంలో జరుగుతున్న కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భద్రతను కట్టుదిట్టం చేయాలని చంద్రగిరి డీఎస్పీ యశ్వంత్ సూచించారు. మంగళవారం రాత్రి ఆలయం వద్దకు వచ్చి భద్రతాపరమైన సూచనలు అందించారు. ఆలయం నుంచి స్వామి వారి వాహన సేవ ప్రారంభమవగానే ఆ మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలను తప్పని సరిగా చేయాలన్నారు గ్రామస్తులతో దురుసుగా కాకుండా శాంతి యుతంగా మాట్లాడుతూ ప్రధాన ద్వారం వద్ద ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలన్నారు. భక్తుల సంఖ్య క్రమంగా పెరిగే అవకాశం ఉన్నందున భద్రతా పరంగా ఎక్కడా లోపం లేకుండా చూడాలన్నారు. ఇప్పటికే బ్రహ్మోత్సవాలు నిర్వహణపై అవగాహన కలిగిన సీఐ సురేంద్ర నాథరెడ్డికి పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. గ్రామ శివార్లలో పోలీసు సిబ్బంది ఎక్కడా హడావుడి చేయకుండా హుందాగా వ్యవహరించాలని ఆయన సూచించారు. అంతకు ముందు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో చర్చించి ఎక్కడెక్కడ భద్రతా చర్యలు తీసుకోవాలనే అంశంపై తెలుసుకున్నారు.

## కుప్పం నుండి సైకిల్‌పై రాజమండ్రి వచ్చిన చంద్రబాబు అభిమాని



కుప్పం, సెప్టెంబర్ 19, మనం న్యూస్ : కుప్పం నియోజకవర్గ సంబంధించి చంద్రబాబుకు సంఘీభావంగా ఓ యువకుడు కుప్పం నుండి సైకిల్ పై బయలు దేరి రాజమండ్రికి చేరుకున్నాడు. కనమపచ్చర్లపల్లి గ్రామానికి చెందిన నాగరాజు గణపతి అనే యువకుడు ఈ నెల 12న సైకిల్ పై బయలుదేరి మంగళవారం రాజమండ్రికి చేరుకున్నాడు. బెంగళూరులోని సోలార్ ఇన్వర్టర్ కంపెనీలో క్వాలిటీ అసిస్టెంట్ ఇంజనీర్ గా పని చేస్తున్న గణపతి చంద్రబాబుకు వీరాభిమాని. ఈ నెల 9న చంద్రబాబు అరెస్టు అయ్యి, రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారన్న విషయం తెలుసుకున్న గణపతి సంఘీభావం తెలి పేందుకు 724 కి.మీ మేర సైకిల్ తొక్కి రాజమండ్రికి చేరుకన్నాడు. చంద్రబాబు అరెస్టు అనంతరం రాజమండ్రిలోనే బస చేస్తున్న నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మణిలను కలిశాడు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మణి మాట్లాడుతూ తమ కుటుంబా నికి ఇంతటి అభిమానులు ఉండటం మనోధైర్యం ఇస్తోందని, మీ అభిమానం, అండదండలతోనే చంద్రబాబు బయటకు వస్తారని తె లిపారు. కుప్పం ప్రజలు తమపై చూపిస్తున్న ఆప్యాయతను ఎప్పటికీ గుర్తుంచుకుంటామని పేర్కొన్నారు.

## సీఎంకి శ్రీవారి చిత్రపటం అందజేత

- రాష్ట్ర రవాణా శాఖ సభ్యులు సునీల్ చక్రవర్తి



తిరుపతి, సెప్టెంబర్ 19, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి సోమవారం తిరుమలకు విచ్చేసి మంగళవా రం ఉదయాన శ్రీవారిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో తిరుపతిలోని శ్రీ పద్మావతి అతిథి గృహంలో ఉన్న సీఎం జగన్మోహన్‌రెడ్డికి శ్రీవారు విగ్రహ పటాన్ని రాష్ట్ర రవాణా శాఖ సభ్యులు ఎం సునీల్ చక్రవర్తి అందజేశారు. స్థానిక పద్మావతి అతిథి గృహముకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని రాష్ట్ర రవాణా శాఖ సభ్యులు ఎం సునీల్ చక్రవర్తి మర్యాదపూర్వ కలిసి ఆయన కు శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ పటాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైఎస్సార్‌సీపీ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి మృతి

- మృతదేహాన్ని చూసి ఉద్వేగానికి గురైన ఎమ్మెల్యే
- నేడు క్రిష్ణారెడ్డిగారిపల్లె వద్ద అంత్యక్రియలు



కురబలకోట, సెప్టెంబర్ 19, మనం న్యూస్ : మండలంలోని ముదివేడు గ్రామం క్రిష్ణారెడ్డిగారిపల్లెకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు వేణుగోపాల్ రెడ్డి (69) సోమవారం రాత్రి మృతి చెందారు. కొంత కాలంగా ఆయనఅనారోగ్యంతో బాధపడుతున్నారు. గ్రామంలో పార్టీకి వెన్నుదన్నుగా ఉండే ఇతని అకస్మిక మృతి పట్ల ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మంగళవారం మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఉద్వేగానికి గురయ్యారు. కుటుంబీకులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వేణుగోపాల్ రెడ్డి సేవలను పార్టీ ఎప్పటికీ మరువదన్నారు. గ్రామంలోనే ఇప్పటికీ పెద్ద ఉమ్మడి కుటుంబ పెద్దగా ఉన్న ఆయన మృతి కుటుంబానికే కాకుండా పార్టీకి కూడా తీరని లోటన్నారు. పార్టీ కోసం గట్టిగా నిలబడి నమ్మకమైన సేవలు అందించారన్నారు. కుటుంబ ఉన్నతి కోసం ఎంతగానో పరితపించారన్నారు. గ్రామంలోనే కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చాడన్నారు. ఆయనకు మెరుగైన వైద్యం కోసం దగ్గరుండి డాక్టర్లతో కూడా మాట్లాడామనిఅంతలోనే ఇలా అందరికీ దూరమవడం బాధాకరమన్నారు. నియోజక వర్గంలోని వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు, బంధు మిత్రులు మృత దేహాన్ని సందర్శించి సంతాపంవ్యక్తం చేశారు. బుధవారం ఉదయం పది గంటలకు స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబీకులు తెలిపారు. బైసాని చంద్రశేఖర్ రెడ్డి, ఎం. ఫి రోజ్ ఖాన్, పోరెడ్డి విశ్వారెడ్డి, డీఆర్ ఉమాపతిరెడ్డి, క్రాస్ నారాయణరెడ్డి. ఆర్సీ ఈశ్వర్ రెడ్డి, గిరినాథరెడ్డి, నాయుడు, భూజారెడ్డి, రాజశేఖర్, మట్టివారిపల్లె లోకేష్ పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలు పంపిణీ



కుప్పం, సెప్టెంబర్ 19, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీకి సంబంధించి గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజలకు భక్తితో పాటు పర్యావరణ అవగాహన కల్పించాలని ఆదేశంతో సోమవారం లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం వారియర్స్ చే 200 మట్టి విగ్రహాలను ప్రజలకు పంపిణీచేయడం జరిగింది.

## విద్యార్థులకు డ్యాన్స్ పోటీలు



కుప్పం, సెప్టెంబర్ 19, మనం న్యూస్ : కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో కేజీబీవీ గుడుపల్లి లో వినాయక చవితి పండుగ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా సంస్థ అధ్యక్షుడు డా.ఎం.పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డాన్స్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి నగదు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## దాశరమటం యువకులు ధన్యులు

తిరుపతి, సెప్టెంబర్ 19, మనం న్యూస్. : దాసరి మఠంలో వినాయక స్వామి విగ్రహాన్ని బారీ ఎత్తున ఏర్పాటు చేసి యువకులు ధన్యులయ్యారు.స్థానిక రెండవ సత్రం వెనకాల ఉన్న దాసరి మఠంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని యువకులందరూ కలిసి ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో భారీ వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారని స్థానిక దాసరి మఠం లోని పెద్దలందరూ ఆశ్చర్యపోయి స్థానిక యువకులలోని ఐకమత్యాన్ని వారిలో ఉన్న భక్తి భావాన్ని చూసి ఆశ్చర్యపోయి శ్రీ వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి తల్లిదండ్రుల నుంచి దాసరి మటం లోని పెద్దల మనసు గెలుచుకొని విజయం సా ధించిన యువకులని పలువురు వాపోయారు. ఈ కార్యక్రమంలో రాజాశేఖర్, విష్ణు, నందు, బాబు, రమేష్, చంటి పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న సీఎం





తిరుమల, సెప్టెంబర్ 19, మనం న్యూస్: రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు వైఎస్. జగన్మోహన్రెడ్డి మంగళవారం ఉదయం తిరుమలశ్రీవారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ మహద్వారం వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రికి వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ ఆలయ అర్చకులు ఇస్తిక ఫాల్ స్వాగతం పలికారు. శ్రీవారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో ముఖ్యమంత్రికి వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి శ్రీ వారి తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటాన్ని, ముఖ్యమంత్రికి అందించారు. ఉపముఖ్యమంత్రి నా రాయణ స్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, శ్రీమతి రోజా, ఈవో ఎవి.ధర్మారెడ్డి, పలువురు బోర్డు సభ్యులు,జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహకిషోర్ పాల్గొన్నారు.



# తిరుపతిలో కొత్తగా మరో పది పోలింగ్ బూత్‌లు

- ఓటర్ నమోదు అధికారి హరిత ఐఏఎస్



తిరుపతి, సెప్టెంబర్ 19, మనం న్యూస్: తిరుపతి నగరంలో కొత్తగా మరో పది పోలింగ్ బూతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తిరుపతి ఓటర్ నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ తెలిపారు. తిరుపతి నియోజకం ఓటర్ల జాబితాపై, పెరుగుతున్న పోలింగ్ బూతుల వివరాలపై గుర్తింపు పొందిన జాతీయ రాజకీయ పార్టీల ప్రతినిధులతో తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం కమిషనర్ ఛాంబర్ నందు మంగళవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ హరిత ఐఏఎస్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాను పారదర్శకంగా సిద్ధం చేసేందుకు అన్ని చర్యలు చేపట్టామని, తిరుపతి నియోజకవర్గ పరిధిలో 265 పోలింగ్ కేంద్రాలు వున్నాయని, 1400 ఓటర్లు దాటిన కేంద్రాల్లోని ఓటర్లు సమీప కేంద్రాలకు సర్దుబాటు చేయడంతో బాటు మరో కొత్తగా 10 పోలింగ్ బూతులను ఏర్పాటు చేయాల్సిన అవసరం వచ్చిందని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేయబోయే పది కేంద్రాల వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు కమిషనర్ పూర్తిగా వివరించడంతో, అందరూ ఆమోదం తెలపడం జరిగింది. తిరుపతి నియోజకవర్గంలో ఓటర్ల జాబితాను ఎలాంటి పొరబాట్లకు తావు లేకుండా సిద్ధం చేస్తున్నట్లు తెలుపుతూ, ఓటర్ల లిస్టులపై గాని ఎన్నికలు జరిగే కేంద్రాలపై ఎటువంటి ఆక్షేపణలు వుంటె తమ దృష్టికి తీసుకురావాలని తిరుపతి నియోజకవ్వర్గం ఓటర్ నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళిశ్వర్ రెడ్డి, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, అర్బన్ ఎమ్మార్వో వెంకటరమణ, డి.టి.జీవన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# హంస వాహనంపై కల్యాణ శ్రీనివాసుడు

- భక్తులకు కనువిందు చేసిన శ్రీవారి ఊంజల సేవ
- సరస్వతీ అలంకరణలో శ్రీహరి దర్శనం



తిరుపతి రూరల్, సెప్టెంబర్ 19, మనం న్యూస్: తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన మంగళవారం రాత్రి అనంత తేజోమూర్తి అయిన శ్రీనివాసుడు సరస్వతి దేవి అలంకారంలో హంస వాహనంపై భక్తులను అనుగ్రహించారు. సాయంత్రం 5.30 గంటలకు శ్రీ భూ సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి వారికి ఊంజల సేవ ఘనంగా నిర్వహించారు. హంస వాహన సేవలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మీ, కంకణ భట్టార్ గిరిధర్ భట్టాచార్యులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

**హంస వాహన విశిష్టత...**

సారం లేని పదార్థాలు వదలి,సారవంతమైన పదార్థాలు స్వీకరించే ఉత్తమజ్ఞానానికి హంస సంకేతం. జ్ఞానరూప పరమహంస అయిన కల్యాణ వేంకటేశ్వరుడు భౌతిక రూపమైన హంసగా రూపొంది తన దివ్యతత్వాన్ని వెల్లడించారు. హంస సరస్వతి దేవికి వాహనం. కనుక కలియుగ దేవుడు స్ద రస్వతీ రూపంతో వీణాపుస్తకపాణియై దర్శనమివ్వడం జ్ఞాన విజ్ఞాన చైతన్య శుద్ధసత్త్వగుణానికి నిదర్శనంగా చరిత్ర చెబుతోంది.

## చిన్నశేష వాహనంపై ద్వారక కృష్ణుడి అలంకారంలో శ్రీ మలయప్ప



తిరుమల,సెప్టెంబర్ 19, మనం న్యూస్: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన మంగళవారం ఉదయం శ్రీ మలయప్పస్వామివారు ఐదు తలల చిన్నశేష వాహనంపై ద్వారక కృష్ణుడి అలంకారంలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఏనుగులు, అశ్వాలు ముందు కదులుతుండగా భక్తుల కోలాటాలు, మంగళ వాయిద్యాలు, ఇతర కళాప్రదర్శనల నడుమ వాహనసేవ అత్యంత రమణీయంగా జరిగింది.చిన్నశేష వాహనం – కుటుంబ శ్రేయస్సు చిన్నశేషుడిని వాసుకి(నాగలోకానికి రాజు)గా భావిస్తారు. శ్రీవైష్ణవ సంప్రదాయానుసారం భగవంతుడు శేషి, ప్రపంచం శేషభూతం. శేషవాహనం ఈ శేషిభావాన్ని సూచిస్తుంది. చిన్నశేష వాహనాన్ని సందర్శిస్తే భక్తులకు కుటుంబ శ్రేయస్సుతోపాటు కుండలినీయోగ సిద్ధిఫలం లభిస్తుందని ప్రశస్తి. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు హంస వాహనంపై స్వామివారు భక్తులను కటాక్షించనున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్తలకు సెప్టెంబర్ నెలాఖరులోపు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు

- పిఎం విశ్వకర్మ స్కీం కింద రిజిస్ట్రేషన్‌కు చర్యలు చేపట్టండి
- జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా ఉపాధి అవకాశాల పెంపుపై అధికారులు శ్రద్ధ పెట్టండి
- పరిశ్రమల స్థాపనకు అవసరమైన చర్యలు చేపట్టండి
- జిల్లా కలెక్టర్



చిత్తూరు,సెప్టెంబర్ 19, మనం న్యూస్: జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా ఎక్కువ మంది కి ఉపాధి అవకాశాల ఏర్పాటు కు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరంలో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్పర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశం (డిఐ ఈ పి సి) జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా లో పరిశ్రమ ల స్థాపన కు తద్వారా ఉపాధి అవకాశాలు పెంపు పై ప్రత్యేక దృష్టి సారించాలని, రాష్ట్ర ప్రభుత్వం కొత్త గా ఆంధ్ర ప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ 2023–27 ని



తీసుకొని రావడం జరిగిందని, ఈ పాలసీ పై ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు మరియు పరిశ్రమ ల యజమానులతో సెప్టెంబర్ నెలాఖరు లోపు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని జి ఎం డిఐసి చంద్ర శేఖర్ ను కలెక్టర్ ఆదేశించారు.. అలాగే ఎస్సీ ఎస్టీ ఎంటర్ప్ర్యూర్స్ కొరకు వైయస్సార్ జగనన్న బడుగు వికాసం పథకంపై అవగాహనపెంచాలన్నారు. పి ఎం విశ్వకర్మ స్కీం కింద రిజిస్ట్రేషన్ కు చర్యలు తీసు కోవాలనన్నారు. జిల్లాలో సింగల్ డెస్క్ పోర్టల్ కింద 07–7–23 నుండి 16–9–23 వరకు 125 అప్లికేషన్ లు అందగా...111 అప్లికేషన్ లు అప్రూవల్ చేయడం జరిగిందనన్నారు.గత సమావేశంలో చర్చించిన అంశాలలో గంగ్రాజు పల్లిలో సబ్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసు కోవడం జరుగు తున్నదని కలెక్టర్ తెలిపారు.డిస్టిక్ లెవెల్ ప్రీస్క్రూటీ ని కమిటీ 91 క్లెమమ్స్ లకు 4.41 కోట్లతో సబ్సిడీ మంజూరుకు సిఫారసు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రధానమంత్రి ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పీఎంఈజీపి) 2023– 24 సంవత్సరంలో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ సెంటర్స్ టార్గెట్ యూనిట్లు 104 కాగా 64 యూనిట్లు మంజూరు, ఏపీ ఖాదీ మరియు విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్ లక్ష్యం 82 కాగా 43 మంజూరు, ఖాదీ మరియు విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ లక్ష్యం 58 కాగా, మూడు యూనిట్లు మంజూరు కావడం జరిగిందని జిఎండిఐసి వివరించారు. ఈ సమావేశంలో జిల్లాలో పరిశ్రమల స్థాపనకుతీసుకుంటున్న చర్యలపై పరిశ్రమలఏర్పాటుకు భూముల కేటాయింపు తదితరాంశాలపై చర్చించా రు. ఫ్రూట్ ప్రాసెసింగ్ యూనిట్లకుసంబంధించి ఇన్సెంటివ్ మంజూరు చే యాలని జిల్లా పండ్ల పరిశ్రమల సమాఖ్య కార్యదర్శి కలెక్టర్ కు విన్నవిం చారు. ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు మురళీ కృష్ణ, మధుసూదన్ రెడ్డి,ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ న రేంద్రన్, డిపిఓ లక్ష్మి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి రాజ్యలక్ష్మి జిల్లా పండ్ల పరిశ్రమల సమాఖ్య కార్యదర్శి గోవర్ధన్ బాబీ, సిక్కి నేషనల్ చైర్మన్ డేవిడ్, ఉమెన్ చైర్మన్ వినమ్రత, కమిటీ సభ్యులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉరేసుకుని చేనేత కార్మికుడు ఆత్మహత్య

- భార్య, పిల్లలు దూరమయ్యారని మనస్థాపం



మదనపల్లె క్రైమ్, సెప్టెంబరు 19, మనం న్యూస్ : ఉరివేసుకుని చేనేత కార్మికుడు బలవన్మరణం చెందిన విషాదకర సంఘటన మంగళవారం కురబలకోట మండలంలో వెలుగు చూసింది. ఇందుకు సంబంధించి ముదివేడు పోలీసులు, మృతుని కుటుంబీకుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తంబళ్లపల్లికి చెందిన షేక్ ఖాసింసాబ్ కుమారుడు బాబ్ జాన్ (40) పెళ్లయినప్పటి నుంచి మదనపల్లిలోని నీరుగట్టువారి పల్లెలో ఉంటూ కూలి మగ్గాలు నేస్తూ భార్య పిల్లల్ని పోషించుకుంటున్నాడు. దంపతుల మధ్య చిన్నపాటి గొడవతో భార్య పిల్లల్ని తోడుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. అక్కడి నుంచి కువైట్‌కు వెల్లిపోయింది. భార్య పిల్లలు లేకపోవడంతో ఒంటరితనాన్ని జీర్ణించుకోలేక జీవితంపై విరక్తి చెందాడు. తంబళ్లపల్లి రోడ్డు లోని కురబలకోట మండలం, దాదంవారిపల్లి సమీపాన ఉన్న తూపల్లిగుట్టలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. మంగళవారం ఉదయం పశువుల కాపరులు గుర్తించి ముదివేడు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఎస్ఐ ముబిన్ తాజ్ ఘటనా స్థలం వద్దకు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీకి తరలించారు. మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## వినాయకుడిని నిమజ్జనం చేసే విధానాలను ప్రతి ఒక్కరు పాటించాలి



బంగారుపాళ్యం, సెప్టెంబర్ 19, మనం న్యూస్ : చిత్తూరు జిల్లా,బంగారుపాళ్యం మండలం, అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం మండలంలోని 41 పంచాయతీలలోని వినాయకుని ఉత్సవాలు జరిపించే ఆర్గనైజర్ లను సిఐ నాగరాజరావు బంగారుపాలెం పోలీస్ స్టేషన్ కు పిలిపించుకుని సూచనలు తెలియజేశారు. వినాయకుని నిమజ్జనం చేసేటప్పుడు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటలకు చేస్తే అందరికి బాగుంటుందని సిఐ వివరించారు. అదేవిధంగా వాహనాల్లో తీసుకెళ్లేటప్పుడు వెనకవైపు పిల్లలు కాస్త జేజేలు కొడుతూ వస్తుంటారు కాబట్టి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని దీనిని దృష్టిలో పెట్టుకొని మధ్యాహ్నం నుండి సాయంత్రం లోపే వినాయకుని నిమజ్జనం చేయాలని సీఐ నాగరాజరావు తెలియజేశారు. వినాయక నిమజ్జ్యంలో భాగంగా బాణాసంచా పేల్చేటప్పుడు చిన్న పిల్లల దగ్గర టపాసులు లాంటివి ఇవ్వరాదని, కరెంటు తీగల దగ్గర వెళ్లేటప్పుడు గమనించి చూసుకుని వెళ్లాలని సీఐ తెలిపారు. వినాయక నిమజ్జనానికి తీసుకెళ్లేటప్పుడు వాహన డ్రైవర్లు మద్యం సేవించరాదని అలా సేవించినట్లు తెలిస్తే వారిని అరెస్టు చేస్తామని సీఐ నాగరాజు రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐ నాగరాజు రావు తో పాటు హెడ్ కానిస్టేబుల్ గజేంద్ర పాల్గొన్నారు.

## ఏ రంగంపేటలో ఘనంగా ఉత్సవ గణపతి ఊరేగింపు

చంద్రగిరి, సెప్టెంబర్ 19, మనం న్యూస్: మండల పరిధిలోని ఏ రంగంపేట పంచాయతీలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవమూర్తిని వివిధ రకాల తెచ్చిన పుష్పాలతో అంగరంగ వైభవంగా అలంకరించారు. కోలాటాలు, చెక్కభజనలు, కేరళ డ్రమ్స్, మంగళ వాయిద్యాల నడుమ ఉత్సవ మూర్తిని ఊరి మేరవణ చేశారు. ఈ కార్యక్రమంలో కేరళ డ్రమ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యువకులందరూ తమ సెల్ ఫోన్లలో కేరళ డ్రమ్స్ వాయిద్యాలను తీసుకుంటూ, తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని బలిజ వీధి యూత్ ఆధ్వర్యంలో ఉత్సవ మూర్తిని గ్రామ మేర నిర్వహించారు. సందర్భంగా గ్రామస్తులందరూ హారతి పల్లాలతో స్వామివారిని ఘనంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మారిశెట్టి నరేంద్ర, మబ్బు జ్ఞాన శేఖర్, ఎంసి రాయల్, చంగల్ రాయిలాచారి, మల్లెల వాసు, బొమ్మల నాగరాజా,



బొమ్మలహేమాద్రి,దేవిలాల్,సురేంద్ర మిగతా కమిటీ మెంబర్లు అందరూ కలిసి కార్యక్రమం నిర్వహించారు.

## జగన్, రోజాలపై సంచలన వ్యాఖ్యలు చేసిన కిరణ్ రాయల్

- ఈయన భార్యతో రాడు, ఆమె భర్తతో రాదు..
- కొడాలి నాని ఇది తిరుమల కొండ అనుకున్నావా, లేక గుడివాడలో నీ గుడి అనుకున్నావా
- జనసేన, టిడిపి..




తిరుమల, సెప్టెంబర్ 19, మనం న్యూస్: తిరుమలలో పురోహితులు జగన్‌కు తలపాగా కడుతున్న సమయంలో చిన్నపిల్లలు స్కూల్ యూనిఫామ్ వేసుకునేలా చాలా అమాయకంగా నటించారని, రాష్ట్రంలో రక్తపాతం సృష్టించినటువంటి మీ యొక్క నిజ జీవితం ప్రజలందరికి తెలుసని, అంత అమాయకంగా నటించడం ఎందుకని, అక్షింతలతో స్వాములు ఆశీర్వదిస్తున్నప్పుడు వాటిని దులుపుకోవడం చూస్తుంటే పిచ్చి బాగా ముదిరిందని, మా నాయకుడు పవన్ కళ్యాణ్ చెప్పినట్లు మీ మానసిక స్థితి సరిగా లేదని మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో మీడియా ముఖంగా టిడిపి నాయకులు ఆర్సి మునికృష్ణ, జనసేన నాయకులు హేమ కుమార్, రాజేష్ ఆచారి, రమేష్ నాయుడు, గుట్టా నాగరాజు, వంశీ తదితరులతో కలిసి కిరణ్ రాయల్ మాట్లాడారు..కొడాలి నాని టీటీడీ ఉద్యోగులపై దురుసుగా వ్యవహరించారని, ఇది తిరుమల అనుకున్నావా లేక గుడివాడలో మీరు కబ్జా చేసిన గుడి అనుకున్నావా ఇది మా అడ్డా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారి రోజాకు సీటు లేదని, అది గ్రహించి మోకాళ్ళతో కూర్చొని మరీ జామకాయతో జగన్ ను కాకా పడుతుందని, తిరుమలకు వదిన ను తీసుకురమ్మని న్యూనా చెప్పాలి కదా అని, పళ్ళు రాల కొడతాను అంటున్నావు పోలీసులను పక్కనపెట్టి, నువ్వు వచ్చినా సరే లేదా నన్ను రమ్మన్నా సరే అని, నగిరి లో ఎలాగో ప్రజలు నిన్ను పట్టించుకోరు గుడిలో కూడా కూర్చునే దానికి నీకు సీటుకూడా లేదని, మా పవన్ కళ్యాణ్ ను జనసేన నాయకులను నోటికొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని, పవన్ కళ్యాణ్ నీ పళ్ళు రాల కొడతాడని, అంటావా గతంలో నిన్ను చెన్నైలో సునీల్ రెడ్డి కుటుంబం తో తరుముకున్నాడని రోజాకు, కిరణ్ గుర్తు చేశారు..నిన్నటి రోజు గరుడ వారధి ఫ్లైఓవర్ ని సీఎం జగన్ ప్రారంభించారని స్థానిక ప్రజలు వారధిని చూసేందుకు వెళితే అనుమతించలేదని, ఏదో సినిమాలో చెల్లెకు మళ్ళీ పెళ్లి అనేలా ఎన్నిసార్లు ఫ్లైఓవర్ ను ప్రారంభిస్తారని, ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని, తిరుమల తిరుపతి జగన్ టూర్ ఒక సర్కస్ వాతావరణంలో జరిగిందని జనసేన, టిడిపి నాయకులు వైసీపీ ని ప్రశ్నించారు.

## వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

- కమిషనర్ హరిత ఐఏఎస్

తిరుపతి, సెప్టెంబర్ 19, మనం న్యూస్: వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేశామని నగరపాలక సంస్థ కమిషనర్ వారిత ఐఏఎస్ అన్నారు. కరకంబాడి మార్గంలోని వినాయక సాగర్ లో చేసిన నిమజ్జన ఏర్పాట్లను మంగళవారం ఇంజినీరింగ్ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేశామన్నారు. విగ్రహాలను తీసుకు వచ్చే భక్తులు నగరపాలక సంస్థ సిబ్బందికి సహకరించాలని అన్నారు. అందరూ గుంపులు గుంపులుగా రాకుండా ఒక క్రమ పద్ధతిలో విగ్రహాలను తీసుకు రావాలన్నారు. విగ్రహాలతో తీసుకు వచ్చిన ఆకులు, చెరుకు గడలు వంటివి నీళ్లలో వేయకుండా తమ సిబ్బందికి అందించాలన్నారు. ఎక్కడపడితే అక్కడ విగ్రహాలు వేయరదన్నారు. విగ్రహాలు నిమజ్జనం చేసేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని ఉంచామని వారికి విగ్రహాలు అందించాలని అన్నారు. తెప్పలమీద పరిమితికి మించి ఎక్కకుండా తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు..వినాయక సాగర్ వద్ద నిమజ్జనం సమయంలో చెరువు సమీపంలోకి చిన్న పిల్లలను పంపకుండా, మండప నిర్వాహకులు, తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినాయక సాగర్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఓపెన్ జిమ్ ప్రాంతాన్ని పరిశీలించారు.. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.



## వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

- ఎస్సై వేణుగోపాల్ రాజు

మంత్రాలయం, సెప్టెంబర్ 19, (మనం న్యూస్) : మంత్రాలయం మండలంలో బుధవారం వినాయ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై వేణుగోపాల్ రాజు సూచించారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మంత్రాలయంలోని వివిధ గ్రామాల్లో కొలువు తీరిన వినాయకల విగ్రహాల నిమజ్జనం ఉదయం 10 గంటల నుంచి ప్రారంభించాలన్నారు. నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బారీ పోలీసు బందోబస్తు మధ్య ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తుంగభద్ర నదిలో నిమజ్జనం చేసే యువకులు మద్యం సేవించి పాల్గొన రాదు, అలాగే వినాయక ఊరేగింపులో రంగులు చల్లేటప్పుడు, బాణసంచా కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ప్రతి ఒక్కరూ పోలీసు శాఖ నిబంధనలను పాటించి సహకరించాలని కోరారు. మద్యం సేవించి అవాంఛనీయ సంఘటనలు పాల్పడిన వారిపై చర్యలు చేపట్టి కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఆటో ఢీకొని యువకుడు దుర్మరణం

- యువకునికి తీవ్ర గాయాలు



మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 19, మనం న్యూస్: ఆటో ఢీకొని ఓ యువకుడు దుర్మరణం చెందగా మరో యువకుడు తీవ్రంగా గాయపడి మదనపల్లి జిల్లా ఆసుపత్రిలో చేరాడు. మదనపల్లిలో సోమవారం రాత్రి జరిగిన విషాధాకర ఘటనపై రెండవ పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లి పట్టణం సిటిఎం రోడ్డులోని ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో కాపురం ఉంటున్న దంపతులు రమణ, ధనమ్మల కొడుకు అరుణ్ (23) అదే ప్రాంతానికి చెందిన స్నేహితుడు అఖిల్(23)తో కలసి కొంత పనిమీద బైకులో ఆర్టీసీ బస్టాండ్ కు వెళ్లాడు. అక్కడ పని ముగించుకుని తిరిగి ఇంటికి వస్తుండగా మార్గమధ్యంలోని సిటిఎం రోడ్డులో ఆటోను బైకును ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన అరుణ్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. కాగా తీవ్రంగా గాయపడిన మరో యువకుడు అఖిల్ ను స్థానికులు 108 వాహనంలో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న రెండవ పట్టణ పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పంచనామా అనంతరం మార్చురీలో ఉంచి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన ఆటో కు పచ్చ రంగు ఉండడంతో నిందితున్ని త్వరలోనే పట్టుకుంటామని సీఐ తెలిపారు.

## ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు

- రూ 3.20 లక్షల విలువైన ఎరువులు సీజ్



మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 19, మనం న్యూస్: విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు మంగళవారం కురబలకోట మండలంలోని అంగళ్లులో ఎరువుల దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ. 3.20 లక్షలకు పైగా విలువ చేసే ఎరువులను సీజ్ చేసి శ్రీ మహాలక్ష్మి, శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్ సాపల్ యజమానులపై కేసులు నమోదు చేశారు. విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ సీఐ ఈదురు భాష కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. కురబలకోట మండలం, అంగళ్లు ఎంబీటి రోడ్డులో ఉంటున్న శ్రీమహాలక్ష్మి, శ్రీవెంకటేశ్వర ఫర్టిలైజర్స్ షాపుల్లో జిల్లా రీజనల్ విజిలెన్స్ అధికారులు దాడులు చేపట్టి స్టాకు పరిశీలించారు. ఎరువుల విక్రయాలు, నిల్వల రికార్డులు సరిగా లేని కారణంగా రూ.3.20 లక్షల ఎరువులు సీజ్ చేశారు. అనంతరం రెండు షాపుల యజమానులపై కేసులు నమోదు చేశామని సీఐ ఈదురు బాషా తెలిపారు.

## మట్టి విగ్రహాలను పూజిద్దాం

- పర్యావరణాన్ని కాపాడుదాం
- ఆర్ వి స్వామి,చిల్లీస్ అంజి




తిరుపతి, సెప్టెంబర్ 19, మనం న్యూస్: వినాయక చవితి సందర్భాన్ని పురస్కరించుకుని మట్టి విగ్రహాలని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ఆర్ విస్వామి,చిల్లీస్ అంజి తెలిపారు.ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.వి. స్వామి తిరుపతి అధ్యక్షులు వీరాంజనేయులు (అంజి) పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి విగ్రహాలను పూజించడం వలన పర్యావరణా న్ని కాపాడవచ్చునని తెలిపారు. రసాయన విగ్రహాలను వాడడం వలన భవిష్యత్ తరాలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది అన్నారు. ప్రతి ఒక్కరు పర్యావరణ రక్షించేందుకు చెట్లు నాటాల్సిన బాధ్యత మనందరి పై ఉందన్నారు. అనంతరం వారు అసోసియేషన్ కార్యవర్గం చేతులు మీదుగా మట్టి వినాయకుడి విగ్రహాలను తిరుపతి ప్రజలకు అందించడం జరిగింది. పర్యావరణ పరిరక్షణకై అందరూ మట్టి వినాయకుడిని పూజించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ నూతన కార్యవర్గ సభ్యులు రాష్ట్ర జిల్లా తిరుపతి నేతలు స్థానిక ప్రజలు యజమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రబాబు విజన్ కలిగిన మహా నేత

- రాఘవేంద్రస్వామి భక్తులు సుధీర్, శారద



మంత్రాలయం, సెప్టెంబర్ 19, మనం న్యూస్: చంద్రబాబు ఒక విజన్ కలిగిన మహా నేత అని రాఘవేంద్రస్వామి దర్శనార్థమై బెంగళూరు నుంచి మంత్రాలయం వచ్చిన భక్తులు సుధీర్ శారదలు పేర్కొన్నారు. సోమవారం టిడిపి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షకు మద్దతుగా నిలిచారు. ఈ వారు మాట్లాడుతూ ఐటి రంగంలో సాఫ్ట్ వేర్ రంగంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన చంద్రబాబు అవినీతికి పాల్పడే అవకాశం లేదని చంద్రబాబు ను వెంటనే విడుదల చేయాలని కోరారు.

# యూపీఏ హయాంలోనే బిల్లుకు రూపకల్పన

- రాజ్యసభలో ఆమోదం పొందేందుకు రెండేళ్లు పట్టింది
- బీజేపీ మద్దతుతో ఎగువసభలో బిల్లు ఆమోదం
- ఆమోదం పొందినప్పటికీ చట్ట రూపం దాల్చలేదు
- మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ
- కేబినెట్ నిర్ణయాన్ని స్వాగతించిన కాంగ్రెస్ పార్టీ



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 :కేబినెట్ నిర్ణయాన్ని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. ఈ విషయమై 6 ఏళ్ల క్రితం కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. కాంగ్రెస్ నేత జైరాం నరేష్ అందుకు సంబంధించిన లెటర్‌ను ట్విటర్‌లో పోస్ట్ చేశారు. యూపీఏ ప్రభుత్వం 2008లో మహిళా రిజర్వేషన్ బిల్లును రూపొందించింది. కానీ రాజ్యసభలో ఆమోదం పొందేందుకు రెండేళ్లు పట్టింది. బీజేపీ మద్దతుతో ఎగువసభలో బిల్లు ఆమోదం పొందింది. ఈ బిల్లు రాజ్యసభ ఆమోదం పొందినప్పటికీ చట్ట రూపం దాల్చలేదు. అయితే ఈ బిల్లు విషయంలో బీజేపీకి కాంగ్రెస్ ఎప్పుడూ మద్దతిస్తూనే వచ్చింది. అయితే దేశంలోని మరికొన్ని కీలక రాజకీయ పార్టీలు ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించాయి. మహిళా రిజర్వేషన్లలో వెనుకబడిన తరగతులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలనేది ఈ బిల్లు ముఖ్య ఉద్దేశ్యం. ఈ మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంబంధించి 2018 జూలై 16న ఎన్డీయే హయాంలో రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ఇంతకీ ఆ లెటర్‌లో ఏం ఉందంటే.. రాహుల్ లేఖలో.. 'మహిళా సాధికారతకు తాను అనుకూలంగా ఉన్నానని మన ప్రధాని చెబుతున్నారు. రాజకీయాలకు అతీతంగా మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ఆమోదించాల్సిన సమయం ఆసన్నమైంది. కాంగ్రెస్ బేషరతుగా మీకు మద్దతు ఇస్తోందని లేఖలో పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం మనం ఐక్యంగా పోరాడదామని ప్రధాని మోదీకి రాహుల్ సందేశం ఇచ్చారు. యూపీఏ హయాంలో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదం పొందుతుందనే విషయాన్ని కూడా రాహుల్ గాంధీ లేఖలో ప్రస్తావించారు. అప్పటి ప్రతిపక్ష నేత, దివంగత కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ ఈ బిల్లును చారిత్రకమైన బిల్లుగా పేర్కొన్నారు.

## ఏపీ, తెలంగాణ విభజన సరిగ్గా జరగలేదు

(మొదటిపేజీ తరువాయి)

అస్తిత్వం, ఆత్మగౌరవాన్ని అవమానించడమే తప్ప మరొకటి కాదని ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ మంగళవారం అన్నారు. 'తెలంగాణ అమరవీరులు, వారి త్యాగాలపై ప్రధాని మోడీ అగౌరవపరిచే ప్రసంగం తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవాన్ని అవమానించడమే' అని తెలుగులో ట్విటర్ వేదికగా పోస్ట్ చేసిన సందేశంలో రాహుల్ గాంధీ అన్నారు. సోమవారం పార్లమెంటులో ప్రసంగిస్తూ, ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణను విభజించడం రెండు రాష్ట్రాల్లో రక్తపాతానికి దారితీసిందని ప్రధాని మోడీ దుయ్యబట్టారు. అయితే, అంతకు ముందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఏపీ, తెలంగాణ విభజనపై వ్యాఖ్యనించారు. యూపీఏ హయాంలో ఈ పార్లమెంట్ లోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని.. అయితే ఉత్తరాఖండ్, ఝూరండ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల మాదిరిగా ఏపీ, తెలంగాణ విభజన సరిగ్గా జరుగలేదని ఆయన కోనియాడారు. వాజ్‌పేయీ ప్రధానిగా ఉన్నప్పుడు మూడు రాష్ట్రాల విభజన ఎంతో ప్రణాళికా బద్ధంగా చేశారని మోడీ తెలిపారు. ఆ మూడు రాష్ట్రాల విభజన టైంలో అన్ని చోట్లా సంబరాలు జరిగాయన్నారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ విభజన సరిగ్గా జరగలేదని పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రధాని నరేంద్ర మోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై ప్రధాన మంత్రి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేశాయని మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఏర్పాటుపై ప్రధాని అవమానకర వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటి సారి కాదు.. చారిత్రక వాస్తవాల పట్ల ఆయనకున్న నిర్లక్ష్యానికి ఇది ఒక ఉదాహరణ మాత్రమేనంటూ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ప్రజలు రాష్ట్ర సాధన కోసం ఆరు దశాబ్దాలుగా అవిశ్రాంతంగా పోరాడారు.. జూన్ 2, 2014న రాష్ట్ర అవతరణ కల సాకారం చేసుకున్నారు అని మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు.

# డీలిమిటేషన్ తర్వాతే మహిళా రిజర్వేషన్లు..!



(మొదటిపేజీ తరువాయి)

భాగస్వామ్యం పెరి గేందుకు వీలు కల్పిస్తుందని ప్రభు త్వం తెలిపింది. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చే లక్ష్యాన్ని సాధించడానికి సహాయపడుతుందని పేర్కొంది. చట్ట సభల్లో జరిగే చర్చల్లో మహిళలు విభిన్న దక్కోణలాను తీసుకువ స్తారని.. సరైన నిర్ణయం తీసుకోవ డంలో నాణ్యతన మెరుగుపరుస్తారని చెప్పింది. బిల్లుకు 'నారీ శక్తి వందన్ అధినియం' అని పేరు పెట్టింది. అయితే తాజా బిల్లు 2010లో రాజ్యసభలో ఆమోదం పొందిన బిల్లు కాదని కేంద్రం స్పష్టత ఇచ్చింది. మహిళా రిజర్వేషన్ల అంశంపై కేంద్రం కొత్తగా మరో రాజ్యాంగ సవరణ బిల్లును తీసుకొస్తున్నట్లు పేర్కొంది. ఈ రాజ్యాంగ (128వ సవరణ) బిల్లు చాలా ముఖ్యమైన బిల్లు అని అర్జున్ రామ్ మేఘ్ వాల్ చెప్పారు. దీని ద్వారా 239ఏఏ అధికరణాన్ని పొందుపరుస్తున్నామని తెలిపారు. దీంతో జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్ సీఆర్)లోని మహిళలకు 33 శాతం రిజర్వేషన్ లభిస్తుందన్నారు. ఆర్టికల్ 330ఏ సవరణ ద్వారా ఎస్సీ, ఎస్టీ రిజర్వ్‌సీట్లలో ఆ వర్గాల మహిళలకు 33 శాతం సీట్లు.. ఆర్టికల్ 332ఏ ద్వారా శాసనసభలో మహిళలకు 33 శాతం స్థానాలు రిజర్వ్ అవుతాయని తెలిపారు. ఈ బిల్లు అమలులోకి వచ్చిన తర్వాత పార్లమెంట్‌లో మహిళా ఎంపీల సంఖ్య 82 నంచి 181కి పెరుగుతుందని వెల్లడించారు. ఈ బిల్లు గురువారం రాజ్యసభ ముందుకు వెళ్తుందని మంత్రి తెలిపారు. ఈ మహిళా రిజర్వేషన్ బిల్లును చట్టంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. దీన్ని ఉభయ సభల సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు.

అంతకుముందు కొత్త పార్లమెంట్ భవనంలో ప్రసంగించిన మోదీ.. ఈ బిల్లుకు కేబినెట్ భేటీలో ఆమోదం లభించిందని.. ఇది ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందని చెప్పారు. దేశాభివద్ధిలో ఎక్కువ మంది మహిళలు భాగస్వామ్యం కావాలని తమ ప్రభుత్వం కోరుకుంటోందని అన్నారు. మహిళా నేతత్వంలోని అభివద్ధి ప్రక్రియను ప్రపంచం గుర్తించిందని.. క్రీడల నుంచి స్టార్టప్‌ల వరకు మహిళలు అందించిన సహకారాన్ని చూస్తోందని తెలిపారు. ఈ బిల్లుపై చాలా ఏళ్లుగా వాదనలు జరిగాయని.. 1966లో మొదటి సారి ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. ఆ తర్వాత వాజ్ పేయీ హయాంలోనూ ఈ బిల్లు ప్రస్తావన వచ్చినా.. అప్పుడు ఆ కల నెరవేరలేదని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలైతే లోక్ సభ, అసెంబ్లీల్లో మూడో వంతు సీట్లు మహిళలకు కేటాయిస్తారు. విధాన నిర్ణయాల్లో మహిళా భాగస్వామ్యం పెంచడమే లక్ష్యంగా ఈ బిల్లును తీసుకువచ్చారు. అయితే డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) తర్వాతే ఈ చట్టం అమల్లోకి రానుంది. ఆ తర్వాత రొటేషన్ ప్రక్రియలో రిజర్వు సీట్ల కేటాయింపులు చేస్తారు. ఆర్టికల్ 334ఏలో కొత్తగా చేర్చిన నిబంధన ద్వారా ఈ మహిళా రిజర్వేషన్లు పదిహేనేళ్ల పాటు అమల్లో ఉండనున్నాయి. ఒకవేళ ఇది పెంచాలంటే ఆ అధికారం పార్లమెంట్‌కు ఉంటుంది. పార్లమెంటు 75 ఏళ్ల చరిత్రపై చర్చించడమే ప్రధాన అజెండాగా సోమవారం ప్రారంభమైన ఐదు రోజుల ప్రత్యేక సమావేశాలు శుక్రవారం ముగియనున్నాయి. ఈలోగానే మహిళా రిజర్వేషన్ బిల్లు ఉభయసభల ఆమోదం పొందే అవకాశముంది. మహిళా రిజర్వేషన్ బిల్ పై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్ పర్సన్ సోనియా గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు తమదేనన్నారు. సమావేశాల్లో పాల్గొనేందుకు మంగళవారం పార్లమెంట్‌కు వెళుతున్న సోనియా గాంధీని.. బిల్లుపై తన అభిప్రాయం చెప్పాలని మీడియా వర్గాలు అడగ్గా ఈ మేరకు బదులిచ్చారు.


## ప్రధాని మోడీకి మల్లికార్జున్‌ఖార్గే ధన్యవాదాలు



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 : పాత పార్లమెంట్ భవనం ప్రాశస్త్యాన్ని వివరిస్తూ దివంగత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రసంగాన్ని ప్రస్తావించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ధన్యవాదాలు తెలిపారు. నెహ్రూ చారిత్రక ప్రసంగాన్ని గుర్తుచేసినందుకు ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలుపుతున్నానని పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఖర్గే పేర్కొన్నారు. ప్రపంచం నిద్రిస్తున్న వేళ భారత్ స్వేచ్ఛా వాయువులు పీల్చుకుందని పండిట్ నెహ్రూ పార్లమెంట్ భవనంలో చేసిన వ్యాఖ్యలను ప్రధాని మోదీ సోమవారం తన ప్రసంగంలో గుర్తుచేశారని ఖర్గే ప్రస్తావించారు. స్వతంత్ర భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, తొలి డిప్యూటీ పీఎం సర్దార్ వల్లభాయ్ పటేల్, భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చరిత్రను కూడా ఖర్గే గుర్తుచేశారు. ఇక ప్రధాని మోదీ పండిట్ నెహ్రూ పార్లమెంట్ ప్రసంగంతో పాటు మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి వ్యాఖ్యలను కూడా ప్రస్తావించారు. ప్రభుత్వాలు వస్తుంటాయి. పోతుంటాయి కానీ దేశం ముందుకు సాగుతూనే ఉంటుందని వాజ్‌పేయి పార్లమెంట్‌లో అన్నారని చెప్పుకొచ్చారు. ఇక మంగళవారం పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో సమావేశం ముగిసిన వెంటనే సభ్యులంతా నూతన పార్లమెంట్ భవనంలో కొలువుతీరారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లు.. ఇదో ఎన్నికల జుమ్లానే

### మహిళల ఆశలకు ప్రభుత్వం ద్రోహం చేసినట్లే: కాంగ్రెస్



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 : చట్టసభల్లో మహిళా ప్రాతినిధ్యం పెంచేందుకు ఉద్దేశించిన మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఈ సమావేశాల్లో దీనికి ఆమోదం తెలిపినా.. జనగణన, డీలిమిటేషన్ తర్వాతే ఈ రిజర్వేషన్లు అమలు కానున్నాయని ప్రభుత్వం తెలిపింది. దీనిపై కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ఇది కేవలం ఎన్నికల వాగ్దానంలో భాగమేనని.. మహిళల ఆశలకు ప్రభుత్వం ద్రోహం చేసినట్లేనని తెలిపింది. 'మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకువచ్చిన క్రమాన్ని అర్థం చేసుకోవాలి. బిల్లు ఈరోజు ప్రవేశపెట్టినప్పటికీ.. దాని ప్రయోజనాలు మాత్రం దేశ మహిళలు ఇప్పుడే పొందలేరు. ఎందుకంటే.. జనగణన చేపట్టిన తర్వాతే ఇది అమల్లోకి వస్తుంది. కానీ, దీన్ని 2021లోనే చేపట్టాల్సి ఉండగా.. ఇప్పటికీ ప్రభుత్వం చేపట్టలేదు. ఎప్పుడు చేస్తారో తెలియదు. 2027 లేదా 2028లో చేస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. అంటే.. ఎన్నికల ముందు ప్రధాని మోదీ మరో జుమ్లాని తీసుకువచ్చారు' అని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది.

'ఎన్నికల వాగ్దానాల సీజన్లో.. వాటన్నింటిలో ఇది అతిపెద్దది. కోట్ల మంది మహిళల ఆశలకు ద్రోహం చేసినట్లే. మేం ముందునుంచి చెబుతున్నట్లుగా జీ20లో కేవలం భారత్ మాత్రమే జనగణన చేపట్టడంలో విఫలమైంది. మహిళా బిల్లు చట్టంగా మారిన తర్వాత చేపట్టే జనగణన, అనంతరం డీలిమిటేషన్ ఆధారంగా రిజర్వేషన్లు అమలవుతాయని ప్రభుత్వం చెబుతోంది. ఈ జనగణన ఎప్పుడు చేపడుతారు..? అమలు ఎప్పుడు అవుతుందో తెలియని ఈ బిల్లుపై ప్రభుత్వం ఎంతో ఆర్భాటం చేస్తోంది. ఇదో రకమైన ఈవీఎం (ఈవెంట్ మేనేజిమెంట్)' అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. అంతకుముందు ఇదే విషయంపై మాట్లాడిన జైరాం రమేశ్.. మహిళలకు రిజర్వేషన్లను అమలు చేయాలనేది కాంగ్రెస్ చిరకాల ఆశయమన్నారు. కేంద్ర కేబినెట్ నిర్ణయాన్ని పార్టీ స్వాగతిస్తోందన్న ఆయన.. రహస్యంగా కాకుండా అఖిలపక్ష సమావేశంలో చర్చించి ఏకాభిప్రాయం సాధించి ఉంటే బాగుండేదన్నారు.

## సెప్టెంబరు 19.. చరిత్రలో నిలిచిపోతుంది



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 : పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో సెంట్రల్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడారు. కొత్త పార్లమెంట్ బిల్డింగ్‌లోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో.. పాత పార్లమెంట్ బిల్డింగ్‌ను సంవిధాన్ సదన్‌గా పిలుచుకుందామని ప్రధాని మోదీ అన్నారు. కొత్త బిల్డింగ్‌లోకి వెళ్లినంత మాత్రాన.. పాత పార్లమెంట్ బిల్డింగ్ హుందాతనం ఏమాత్రం తగ్గిపోవద్దు అని అన్నారు. దేశాన్ని ఆత్మ నిర్భరంగా మార్చడమే బాధ్యతగా ఉండాలన్నారు. భవిష్యత్తు కోసం సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కేవలం రాజకీయ లాభాల గురించి ఆలోచించవద్దు అని, జ్ఞానంఆవిష్కరణలపై ఫోకస్ చేయాలన్నారు. చంద్రయాన్3 సక్సెస్ తర్వాత యువత సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంపై దృష్టి పెట్టిందన్నారు. ఈ అవకాశాన్ని వదులుకోవద్దు అన్నారు. ఉత్పత్తిరంగంలో ప్రపంచంలోనే నెంబర్ వన్ కావాలని, జీరో డిఫెక్ట్.. జీరో ఎఫెక్ట్‌తో ఉత్పత్తిని తయారు చేయాలన్నారు. మన ఉత్పత్తుల్లో ఎటువంటి లోపం ఉండవద్దు అని, ఆ ఉత్పత్తి వల్ల పర్యావరణంపై ఎటువంటి ప్రభావం ఉండవద్దు అన్నారు.పాత పార్లమెంట్ బిల్డింగ్ నుంచి ఎంపీలు అందరూ కొత్త పార్లమెంట్ బిల్డింగ్ వైపు ర్యాలీ తీస్తూ వెళ్లారు.

ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. సెప్టెంబరు 19 దేశ చరిత్ర పుటల్లో చిరస్మరణీయమైన ఘట్టంగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. దాదాపు మూడు దశాబ్దాలుగా ఆమోదానికి నోచుకోని ఈ బిల్లుకు సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలపాలని ప్రతిపక్షాలను ప్రధాని కోరారు. ఎంతో ముఖ్యమైన రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తోంది. మహిళల నేతృత్వంలో అభివృద్ధి జరగడమే మా సంకల్పం. 'నారీ శక్తి వందన్ అధినియం' మన ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఈ బిల్లు మీ ఆమోదంతో చట్టంగా మారుతుందని మహిళలందరికీ భరోసా ఇస్తున్నాను. నూతన పార్లమెంట్లో ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు చట్టసభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలపాలని కోరుతున్నాను. సభ్యులు తీసుకునే ఈ కీలక నిర్ణయం మహిళా సాధికారత ప్రారంభానికి నాంది పలుకుతుంది. సెప్టెంబరు 19 దేశ చరిత్ర పుటల్లో చిరస్మరణీమైన ఘట్టంగా నిలిచిపోతుంది'' అని ప్రధాని సభ్యులను కోరారు. అయితే, ప్రస్తుతం ఉభయసభల ఆమోదం పొందినప్పటికీ.. 2027 తర్వాతే ఇవి అమల్లోకి వస్తాయని ప్రధాని పేర్కొన్నారు.

## ఆటంకాలకు ముగింపు పలకండి.. ఎంపీలతో ఉప రాష్ట్రపతి



న్యూఢిల్లీ: నేటి నుంచి కొత్త పార్లమెంటు భవనం వేదికగా సభాకార్యకలాపాలు మొదలయ్యాయి. ప్రధాని నరేంద్ర మోదీ, ఇతర ఎంపీలు కొత్త భవనానికి ర్యాలీగా తరలివెళ్లారు. అంతకుముందు పాత భవనంలోని చారిత్రక సెంట్రల్ హాల్‌లో పార్లమెంటు గొప్ప వారసత్వాన్ని స్మరించుకునే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్ఖడ్ ప్రసంగించారు. పార్లమెంటు కార్యకలాపాలకు విఘాతం కలిగేలా ఆటంకాలను ఆయుధాలుగా మలచుకునే వ్యూహానికి ముగింపు పలికేందుకు ఇదే సరైన సమయమని పేర్కొన్నారు. అటువంటి చర్యలు.. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.

## ఈ బిల్లు మాదే.. : సోనియాగాంధీ

(మొదటిపేజీ తరువాయి)

స్పందించాలని కోరగా కాంగ్రెస్ నేత సోని యా గాంధీ ఈ బిల్లు మనదే అని వ్యాఖ్యానిం చారు. ఇక అన్ని రాజకీయ పార్టీలు బిల్లుకు మద్దతిస్తుండగా మహిళా బిల్లును ప్రవేశపెట్టడా నికి మోదీజీ పదేండ్లు ఎందుకు వేచిచూశారు అని కాంగ్రెస్ నేత కపిల్ సిబల్ ట్విట్టర్‌లో ప్రశ్నించారు. మహిళా బిల్లుకు మోదీ సర్కార్ మోక్షం కల్పించడం నిజమైతే 2024 సార్వత్రిక ఎన్నికల కోసమే ఈ బిల్లును ప్రవేశపెడుతున్నా రని ఆయన దుయ్యబట్టారు. ఓబీసీ మహిళలకు ప్రభుత్వం కోటా కల్పించని పక్షంలో రానున్న సాధారణ ఎన్నికల్లో యూపీలో బీజేపీకి భంగ పాటు తప్పదని కపిల్ సిబల్ హెచ్చరించారు. భారత్ నిజంగా సుసంపన్నం కావాలంటే 50 శాతం జనాభాను నిర్ణా యక ప్రక్రియలో భాగ స్వామ్యం కల్పించాలని కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి, రాజ్యసభ ఎంపీ కేసీ వేణుగోపాల్ వ్యాఖ్యానించారు. ఈ బిల్లు ప్రాధా న్యతను సోనియాగాంధీ, మన్మోహన్ సింగ్‌లు గుర్తెరగడంతో మహిళా బిల్లును 2010లో రాజ్యసభలో ఆమోదం పొందేందుకు కృషి చేశారని ఆయన గుర్తుచేశారు. కాషాయ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా లోక్‌సభలో బిల్లును తక్షణమే ఆమోదించాలని డిమాండ్ చేశారు. మరోవైపు మహిళా రిజర్వేషన్ బిల్లుకు క్యాబినెట్ ఆమోదం తెలపడాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత స్వాగతించారు. బిల్లులో పొందుపరిచిన అంశాలను వెల్లడించకపోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు.మహిళా బిల్లు గురించి కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక సమాచారం లేదని, మీడియా ద్వారానే ఈ విషయం వెలుగుచూసిందని ఆమె పేర్కొన్నారు.

## మహిళా బిల్లును కాంగ్రెస్ పట్టించుకోలేదు: అమిత్ షా



మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ ఏనాడు సీరియస్‌గా వ్యహరించలేదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ధ్వజమెట్టారు. అందుకే విపక్షలు నారీశక్తి వందన్ బిల్లును జీర్ణించుకోలేకపోతున్నాయని దుయ్యబట్టారు. ఈ బిల్లులు మహిళలకు సాధికారికత కల్పించేందుకు మోదీ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను తెలియజేందన్నారు. మహిళా బిల్లును పార్లమెంట్లో ప్రవేశ పెట్టడం ద్వారా దేశ వ్యాప్తంగా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

# ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన సీఎం వై.ఎస్ జగన్

కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 19, మనం న్యూస్ : కష్ణగిరి మండలం ఆలంకొండ వద్ద రూ.253.72 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన ఎత్తిపోతల పథకాన్ని మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్,రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు,కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్, పత్తికొండ శాసనసభ్యులు కంగాటి శ్రీదేవి, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,కర్నూలు నగర మేయర్ బివై.రామయ్య, జలవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషణ్ కుమార్, జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, జిల్లా ఎస్పీ జి.కష్ణకాంత్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ బెల్లం





మహేశ్వర రెడ్డి, ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి, మాజీ ఎంపీ శ్రీమతి బుట్టా రేణుక తదితరులు పాల్గొన్నారు. ఈ పథకం ద్వారా కర్నూలు – నంద్యాల జిల్లాల పశ్చిమ ప్రాంత 77 చెరువులకు హంద్రీ నీవా సుజల ప్రవంతి ప్రధాన కాలువ నుండి 10363 ఎకరాల ఆయకట్టు సాగు కానుంది డోన్ నియోజకవర్గానికి సంబంధించి,డోన్ మండలంలో 17 చెరువులకుగాను 2464.50 ఎకరాల ఆయకట్టు,ప్యాపిలి మండలం లో 19 చెరువులకు 1796.80 ఎకరాల ఆయకట్టు, పత్తికొండ నియోజకవర్గానికి సంబంధించి, కష్ణగిరి మండలంలో 4 చెరువులకు 1472.07 ఎకరాల ఆయకట్టు, వెల్దుర్తి మండలంలో 13 చెరువులకు 2001.8 ఎకరాల ఆయకట్టు, పత్తికొండ మండలంలో 3 చెరువులకు 212.60 ఎకరాల ఆయకట్టు,తుగ్గలి మండలంలో 14 చెరువులకు 1386.62 ఎకరాల ఆయకట్టు, మద్దికెర మండలంలో 2 చెరువులకు 699.50 ఎకరాల ఆయకట్టు సాగు కానుంది. అలాగే ఆలూరు శాసనసభ నియోజకవర్గానికి సంబంధించి, దేవనకొండ మండలమ్లో 3 చెరువులకు 171.5 ఎకరాల ఆయకట్టు, పాణ్యం శాసనసభ నియోజకవర్గానికి సంబంధించి, కల్లూరు మండలం లో 2 చెరువులకు 157.60 ఎకరాల ఆయకట్టు సాగు మొత్తం 10363 ఎకరాల ఆయకట్టు సాగు కానుంది. ముందుగా పంప్ హౌస్ ప్రవేశద్వారం వద్ద ఏర్పాటు చేసిన కర్నూలు – నంద్యాల జిల్లాల పశ్చిమ ప్రాంత 77 చెరువులకు హంద్రీ నీవా సుజల ప్రవంతి కాలువ నుండి సాగు, త్రాగు నీరు అందించు పథకానికి సంబంధించిన పైలాన్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అక్కడే ప్రాజెక్ట్ కి సంబంధించి ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్, మ్యాప్ ను పరిశీలించారు.. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఏ ఏ మండలాలకు నీరు ఎలా సరఫరా అవుతుందనే విషయాలను, పంపింగ్ కెపాసిటీతో పాటు ఇతర వివరాలను ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషణ్ కుమార్ ముఖ్యమంత్రికి వివరించారు.అనంతరం నీటిని విడుదలకు సంబంధించిన ప్యానెల్ బోర్డ్ ను స్విచ్ఛాన్ చేశారు.ఈ సందర్భంగా నీటి వివరాలను జలవనరుల శాఖ ఇంజనీర్ – ఇన్ – చీఫ్ సి. నారాయణ రెడ్డి, సూపరింటెండింగ్ ఇంజనీర్ రెడ్డి శేఖర్ రెడ్డి ముఖ్యమంత్రికి వివరించారు.. ప్రజలకు, అభిమానులకు నవ్వుతూ, నమస్కారం చేస్తూ : కష్ణగిరి మండలం ఆలంకొండ హెలిప్యాడ్ వద్దకు ఉదయం 10.45 గంటలకు చేరుకొని రోడ్డు మార్గం ద్వారా ఉదయం 10.56 గంటలకు ఆలంకొండ పంప్ హౌస్ వేదిక స్థలానికి ముఖ్యమంత్రి చేరుకోగానే పత్తికొండ నియోజకవర్గ చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చిన ప్రజలు ముఖ్యమంత్రిని చూడగానే ఉత్సాహంతో నినాదాలు చేశారు. తనను చూడడానికి వచ్చిన ప్రజలకు, అభిమానులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నవ్వుతూ నమస్కరించారు. కార్యక్రమం అనంతరం కూడా మరోసారి వచ్చి ప్రజలకు అభివాదం చేశారు.. అనంతరం డోన్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి బయలుదేరి వెళ్లారు.

## బైరెడ్డి పుట్టినరోజు సందర్భంగా అంధులకు అన్నదానం



నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 19. మనం న్యూస్ : విభిన్న ప్రతిభావంతుల పట్ల చిన్న చూపు వద్దని, వారి ప్రతిభ ఆధారంగా చదువు, వసతి, ఆర్థికంగా ప్రోత్సహించి సమాజంలో సమానంగా, గౌరవంగా బ్రతికేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాయలసీమ స్టీరింగ్ కమిటీ నంద్యాల జిల్లా నాయకులు యం. వి. రమణారెడ్డి, ఏ కోడూరు ఒడ్డు సంజీవరెడ్డి లు అన్నారు.రాయలసీమకు నీళ్ళు, నిధులు, నియామకాల కోసం రాజీలేని పోరాటం చేస్తున్న, రాయలసీమ ముద్దుబిడ్డ, రైతు భాంధవులు, రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని మంగళవారం నంద్యాల క్రాంతినగర్ లో ఉన్న జీవనజ్యోతి అంధుల పాఠశాలలో అంధ విద్యార్థులకు అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ అభ్యున్నతికి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఉద్యమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ స్టీరింగ్ కమిటీ నంద్యాల జిల్లా నాయకులు తెలుగు నాగరాజు, నరసింహ యాదవ్, దేవేంద్రారెడ్డి, భోసాని రాంభూపాల్ రెడ్డిలు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని కేక్‌కట్ చేసి అంధ విద్యార్థులకు పంచిపెట్టి, అన్నం వడ్డించారు. జీవనజ్యోతి అందులపాఠశాల నిర్వహకులు మహేశ్వర రెడ్డి, వలిబాషా, పినేహాస్ రావు,కె. సంజమ్మ, ఉపాధ్యాయురాలు రేణుక లను బ్రెయిల్ లిపి ద్వారా అంధ విద్యార్థులకు విద్యా భోధన చేయడాన్ని రాయలసీమ స్టీరింగ్ కమిటీ నాయకులు అభినందించారు.

## లక్కసాగరం పంప్ హౌస్‌ను ప్రారంభించిన సీఎం జగన్



క్రిష్ణగిరి, సెప్టెంబర్, 19, మనం న్యూస్ : క్రిష్ణగిరి మండల పరిధిలోని లక్కసాగర గ్రామంలో హంద్రీనీవా ఎత్తిపోతల పథకాన్నిసీఎం జగన్ మంగళవారం ప్రారంభించారు. ఈ మేరకు ఆలకొండలో మోటార్లను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆన్ చేశారు ఈ పథకం ద్వారా 77 చెరువులకు నీరు అందించేందుకుగాను రూ 224 కోట్లతో నిర్మించిన పంప్ హౌస్‌ను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. దీని ద్వారా డోన్, పత్తికొండ, ఆలూరు, పాణ్యం నియోజకవర్గాల్లో 77 చెరువులు జలకళను సంతరించుకోనున్నాయి.లక్కసాగరం పంప్‌హౌస్ ద్వారా హంద్రీనీవా సుజల స్రవంతి ప్రధాన కాలువ నుంచి సాగు, తాగునీరు సరఫరా కానున్నాయి. 10394 ఎకరాలకు నీరు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎమ్మెల్యేలు, జిల్లా ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల మేలు కోరుకునే నేత చంద్రబాబు

- చంద్రబాబుకు మద్దతుగా 92612 92612 నంబర్‌కు ప్రజలంతా మిస్డ్ కాల్ ఇవ్వాలి
- తెదేపా కర్నూలు అసెంబ్లీ ఇంఛార్జ్ టి.జి భరత్



కర్నూలు, సెప్టెంబర్ 19, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును అన్యాయంగా స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్ట్ చేశారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. నగరంలోని ధర్నా చౌక్ వద్ద పార్టీ నేతలు చేపట్టిన నిరాహార దీక్షలో ఆయన పాల్గొన్నారు. చంద్రబాబుకు మద్దతుగా ప్రజలందరూ ముందుకు వస్తున్నారన్నారు. అందుకే బాబుతో నేను అంటూ చంద్రబాబుకు మద్దతు తెలిపేందుకు తీసుకువచ్చిన ఈ 92612 92612 నంబర్ కు అందరూ మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు. నేతలు ఈ నంబర్ కు ప్రజల్లోకి తీసుకెళ్లి చంద్రబాబుకు మద్దతు తెలిపేలా చైతన్యం తీసుకురావాలని పేర్కొన్నారు. చంద్రబాబు రాజకీయ జీవితం ప్రజా సేవకే అంకితమన్నారు. కేవలం రాష్ట్ర ప్రజల మేలు కోసమే ఆయన రాజకీయాల్లో ఉన్నారని టిజి భరత్ అన్నారు. ఈ దీక్షలో టిడిపి నేతలు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నాగరాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి

- 12వ రోజుకు చేరిన నిరసన దీక్ష



కర్నూలు, సెప్టెంబర్ 19, మనం న్యూస్ : పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కళామండలి అధ్యక్షుడు రెడ్డిపోగు విజయ్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కో-కన్వీనర్ రెడ్డిపోగు భాస్కర్ మాదిగ అధ్యక్షతన నగరంలోని స్థానిక శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద మంగళవారం నిరసన దీక్షలు జరిగాయి. 12వ రోజుకు చేరుకున్న ఈ దీక్షలో ఆయన మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాలలో ఉన్న 59 కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల ఫలాలు అందాలని విద్యా ఉద్యోగ రంగాలలో షెడ్యూల్ కులాలు సంపూర్ణంగా అభివద్ధి చెందాలని పోరాటం చేస్తూ ఎస్సీ వర్గీకరణ జరగాలని మహా జననేత మందకష్ణ మాదిగ నాయకత్వంలో 29 సంవత్సరాలుగా సుదీర్ఘమైన పోరాటం చేస్తున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి చేస్తున్న షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ పోరాటంలో 48 మంది ప్రాణత్యాగం చేశారని, మరెన్నో కుటుంబాలు వర్గీకరణ కోసం జీవితాలను త్యాగం చేసి వర్గీకరణ జరగాలని పోరాటం చేశాయన్నారు. 1994వ సంవత్సరం నుంచి చేస్తున్న మా పోరాటానికి ఆనాటి గౌరవ చంద్రబాబు ప్రభుత్వం వర్గీకరణ చేయడం ద్వారా కేవలం నాలున్నర సంవత్సరాల్లో 22500 ఉద్యోగాలు, అదేవిధంగా వేలాది విద్యా అవకాశాలు రావడం జరిగిందన్నారు. 2004 వ సంవత్సరంలో ఎస్సీ వర్గీకరణ రద్దయిన తర్వాత మరో పోరాటానికి సిద్ధమై ఇరవై సంవత్సరాలుగా చేస్తున్న మా పోరాటానికి ఆనాటి కాంగ్రెస్ పార్టీ వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చి, మమ్ములను మోసం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పిస్ జిల్లా సీనియర్ నాయకులు పాముల కుమార్ మాదిగ, ఓర్వకల్లు వర్కింగ్ ప్రెసిడెంట్ బొగ్గుల మహీంద్రా బాబు, మాదిగ, మహిళా నాయకురాలు, వి.శ్వేతా,టౌన్ అధ్యక్షురాలు, రేష్మ , వి. కష్ణవేణి,లక్ష్మిదేవి, చంద్రకళ, పుష్పావతి కుమారి, స్మైలీ, లక్ష్మి, సుగుణమ్మ, టీడీపీ నాయకులు పాలు, మరియు టీడీపీ ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు దరూరు జేమ్స్ మాదిగ, డి.రామకష్ణ, .జి.తిమోతి, మాజీ కార్పొరేటర్, ఉయ్యాలవాడ రమేష్, దీక్ష శిబిరం వద్దకు వచ్చి మద్దతిచ్చారు.

## పండుగ పూట మనకు బహుమానమిచ్చేందుకు అన్నొచ్చాడు

- చంద్రబాబు కుట్ర కోణాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో వివరిస్తాం
- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన



డోన్, సెప్టెంబర్ 19, మనం న్యూస్ : మన ప్రాంతానికి బహుమానం ఇచ్చేందుకు పండుగ పూట ముఖ్యమంత్రి జగన్ వచ్చారని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. డోన్‌లో జరిగిన బహిరంగ సభలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడారు. పండుగ రోజు ఇంటికి వచ్చిన అల్లుడికి బహుమానం ఇచ్చి పంపుతాం, కానీ పండుగ పూట మనకు బహుమానం ఇవ్వడానికి మన అన్న వచ్చారని బుగ్గన ఆనందం వ్యక్తం చేశారు. కరువు ప్రాంతం డోన్, పత్తికొండ, ఆలూరు, ఆదోని, మంత్రాలయంలో వర్షపాతం తక్కువ, రకరకాల కరువులతో శతాబ్దాలుగా ఇబ్బందులు పడుతున్న ప్రాంతం, డోన్ నియోజకవర్గం ఒక్క ఎకరా కూడా నీటి పారుదల లేని ఇది ఇంతవరకు, ఈ పరిస్థితుల్లో గత సీఎం చంద్రబాబు రెయిన్ గన్‌ల ద్వారా నీటిని కురిపిస్తానన్నాడు కానీ మన సీఎం 77 చెరువులు, వంద గ్రామాలకు సాగునీరు, తాగునీరు అందిస్తున్నారు. రైతుల త్యాగం తెలిసిన ప్రభుత్వం తెలిసిన సీఎం ఇప్పుడు ఉన్నారు, ఈ ప్రాంతం సస్యశ్యామలం కాబోతుంది, గాజులదిన్నె ప్రాజెక్ట్ అనేక ప్రాంతాలకు నీరందించే ప్రాజెక్ట్, ఈ విజయం మీదే, ఒక చెరువు కట్టాలంటే ఒక రాజుకు ఎన్నో గుణాలు ఉండాలంట, ప్రజలు సుభిక్షంగా ఉండాలనే నమ్మకం సీఎంది, రాయలు కట్టిన చెరువులు ఇక్కడ ఉన్నాయి, దశాబ్దం కింద ఒక్కగానొక్క కొడుకు రాష్ట్రానికి సేవ చేయాలని ముందుకొస్తే ధైర్యంగా పంపిన అమ్మ విజయమ్మను, మన సీఎంగారిని ఎంత అభినందించినా తక్కువే, డోన్ మాత్రమే ఈ రాష్ట్ర ంలో ఏకైక మాడల్ నియోజకవర్గంగా ప్రకటించారు. ఈ రోజు తండ్రి కొడుకులు యాత్రలు చేస్తున్నారు, ప్రతి ఊరికి వెళ్ళి అభివద్ధి ఎక్కడ అంటూ పచ్చి అబద్ధాలు చెప్తున్నారు, ఒక్క డోన్ నియోజకవర్గంలోనే రోడ్లు చూడండి, మన సీఎంగారు మనపై చూపిన అభిమానం వల్లే ఇదంతా, మా నియోజకవర్గంలో పిల్లలకు చక్కటి చదువులు కావాలని అడిగిన వెంటనే స్కూల్స్, జూనియర్ కాలేజ్‌లు, హాస్టల్స్ కడుతుంది వాస్తవం కాదా అని అడుగుతున్నా, వేలాదిమంది పిల్లలు మంచి చదువులు చదువుతున్నది ఎవరి వల్ల, మన సీఎం జగన్ వల్ల, డోన్ నియోజకవర్గంలో 300 కోట్లతో 130 పైగా గ్రామాలకు ఓవర్ హెడ్ ట్యాంక్‌లతో శుభ్రపరిచిన నీరు అందబోతుందని బుగ్గన పేర్కొన్నారు. ఆ ఘనత మన సీఎందే అని కొనియాడారు. చంద్రబాబు కుట్ర కోణాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో వివరిస్తాం : అనేక క్షేత్రాలు, షాదీఖానాలు కడుతుంది వాస్తవం కాదా, పర్యాటక కేంద్రాలు కడుతుంది వాస్తవమా కాదా, డోన్‌లో అభివద్ధి సీఎంగారి చల్లని చూపు వల్లే, సాధ్యం కాని పని చేపట్టడమే ముందు చేయాలి, ఇవన్నీ చేసింది సీఎం గారా కాదా, ప్రతిపక్ష నాయకుడు అవకతవకలు చేసి రూ. 300 కోట్లకు పైగా కుంభకోణం చేస్తే దానికి నిరాహార దీక్షలు, దానికి తోడ్పాటు, ఎంత అన్యాయం, ఏపీ ప్రజలకు చైతన్యం లేదని, పిరికివారమని అందుకే తను రాజకీయాల్లోకి వచ్చానని చెప్పే వ్యక్తి వీరికి సపోర్ట్, ఇదంతా ప్రజలకు తెలియజేసేలా రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రజలకు వివరిస్తామన్నారు. సీఎం ఎంత సింపుల్‌గా ఉన్నారో చూడాలని, కాకీ ప్యాంట్, వైట్ షర్ట్ మాత్రమే వేసుకున్నారని, ఏపీలో ప్రతి పేదవాడికి ధన, మాన, ప్రాణ రక్షణ మన సీఎం ఇస్తున్నారని అన్నారు. సీఎం జగన్ కి ఒక నియోజకవర్గ విన్నపాలు మంత్రి బుగ్గన అందించారు. వారి నియోజకవర్గంలోని సూక్ష్మ సేదం ఇంకా ప్రోత్సహించాలని, డోన్ పట్టణానికి హార్టికల్చర్ పాలిటెక్నిక్ కాలేజ్, బేతంచెర్లలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేయాలని కోరారు.

## వినాయక పూజలో పాల్గొన్న వైసిపి మండల నాయకులు



కౌతాళం, సెప్టెంబర్ 19, (మనం న్యూస్ ) : కౌతాళం మండల కేంద్రంలోనే వివిధ విగ్రహాలు దగ్గర వినాయక మండపంలో ప్రతిష్ఠించిన వినాయకుని దర్శించిన వైసిపి నాయకులు రెండవ రోజు వినాయక పూజలో పాల్గొన్న మండల నాయకులు ప్రహల్లాద ఆచారి, సర్పంచ్ పాల్ దినాకర్, ఉప సర్పంచ్ సక్రి తిక్కయ్య, హై స్కూల్ చైర్మన్ వడ్డే రాముడు తదితరులు పాల్గొని వినాయకుని దర్శనం తీసుకున్నారు. వినాయక మండపం వారు వారికీ శాలువా పూలమాలతో సత్కరించి దేవుని ప్రసాదాలు అందజేశారు.

# హౌస్ అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య



నంద్యాల ప్రతినిధి . సెప్టెంబర్ 19. మనం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి డోన్ పర్యటనకు ఆటంకం కలిగిస్తారని ఉద్దేశంతో పిడిఎస్యు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎస్ ఎండి రఫీ ని సోమవారం అర్ధరాత్రి ముందస్తు హౌస్ అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యని సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నంద్యాల డివిజన్ కార్యదర్శి ఎం శంకర్ ఖండించారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతిపక్ష పార్టీల నాయకులను వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులను ప్రశ్నించే వారిని అన్యాయంగా అక్రమంగా అరెస్టు చేస్తున్నారని ఆయన ప్రభుత్వ చర్యలను ఖండించారు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం విద్యార్థుల సమస్యల పరిష్కారం కొరకు పిడిఎస్యు పోరాటాలు నిర్వహిస్తుందని ,విద్యా రంగ సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు ఎస్ ఎండి రఫిని ముందస్తుగా అరెస్టు చేయటం తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు .రాజ్యాంగం కల్పించిన రాజ్యాంగం ఇచ్చిన భావ ప్రకటన స్వేచ్ఛ హక్కును హరించే విధంగా ముఖ్యమంత్రి నియంతలా వ్యవహరిస్తున్నాడని ఆయన విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నియంతత్వ ధోరణి విడనాడకపోతే భవిష్యత్తులో విద్యార్థుల నుండి ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి రఫీ అక్రమ అరెస్టును ప్రజాస్వామిక వాదులందరూ ఖండించాలని పిలుపునిచ్చారు .మంగళవారం స్థానిక శ్రీనివాస సెంటర్ నందలి ఏపీ టి ఎఫ్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి ఎస్ చౌడప్ప డివిజన్ అధ్యక్షులు ఎస్ మహమ్మద్ ఆదర్శ భవన నిర్మాణ కార్మిక సంఘం డివిజన్ నాయకులురఫీ కాజామియా మౌలిసా పిడిఎస్‌యు డివిజన్ నాయకులు సాదిక్ బాలా జీ నవీన్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఎద్దు మృతి

ఆదోని సెప్టెంబర్ 19 మనం న్యూస్ : విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఎద్దు మతి చెందిన సంఘటన మంగళవారం మండలంలోని ఆరెకల్ గ్రామ పంట పొలాల్లో చోటుచేసుకుంది. రైతు చిన్న నాగిరెడ్డి తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి. నాగలాపురం రెవిన్యూ పొలాల్లో జాతీయ రహదారిపై ఎల్టిలైన్ విద్యుత్తు వైర్లను ఇటుక బట్టీకి లాగినారని, విద్యుత్ వైర్లు





కింద వేలాడుతున్న విద్యుత్ అధికారులు స్పందించకపోవడం ఘటన చోటుచేసుకుందని చెప్పుకొచ్చారు. జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న వాహనాలు తాకిడికి కింద తెగి పడటంతో వాహనాలకు ఎటువంటి ప్రమాదం చోటు చేసుకుపోవడం జరిగింది. వైర్ తెగిన వెంటనే కర్ర సహాయంతో ఓ ప్రయాణికుడు రోడ్డు నుంచి తొలగించి పంట పొలాల్లో పారవేయడంతో, పశుగ్రాసానికి వదిలిన ఎద్దు విద్యుత్ వైర్ తాకే అక్కడికక్కడే మతి చెందింది. ఎద్దులను మేపుతున్న రైతు మరో వ్యక్తితో పాటు విద్యుత్ ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. మతి చెందిన ఎద్దు దాదాపు 80000 వ్యాల్యూ చేస్తుందని రైతు చిన్న అనిమిరెడ్డి గోడు వినిపించారు.ఎద్దు మృతికి కారకులైన విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకురావాలని, ఎద్దుకు తగిన పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## నేటినుండి ఆధార్‌లో మార్పులు

మహానంది, సెప్టెంబర్ 19, మనంన్యూస్: నేటినుండి ఆధార్ కార్డులలో ఏదైనా మార్పులు చేర్పులు చేర్చుకోవచ్చునని ఎంపిడిఓ శివ నాగజ్యోతి మంగళవారం తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలలో సంప్రదించి చేసుకోవాలన్నారు.23వరకు ఈ అవకాశం ఉన్నట్లు తెలిపారు.

## జాతీయ స్థాయి యోగ న్యాయ నిర్ణీతల పరీక్షలో సత్తా చాటిన జిల్లా వాసులు



కర్నూలు స్పోర్ట్స్,సెప్టెంబర్ 19, మనం న్యూస్ : యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హర్యానా వేదికగా ఈ నెల 17,18 తేదీలలో ఆన్లైన్ ద్వారా నిర్వహించిన జాతీయ స్థాయి న్యాయ నిర్ణేతల (రిఫ్రీ) పరీక్షల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కర్నూలు జిల్లా నుంచి రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి బి.గ్రేడ్ కు నిర్వహించిన పరీక్షలో 72 మార్కులతో ఇండియాలో మొదటి స్థానాన్ని సాధించారు.కల్లూరు చెందిన యోగా గురువు విజయకుమార్ ''సీ గ్రేడ్''కు నిర్వహించిన పరీక్షలలో 82 మార్కులు సాధించి ఆరో స్థానంలో నిలిచారు.ఈ సందర్భంగా రాష్ట్ర యోగా సంఘం చైర్మన్ లక్ష్మీకాంత రెడ్డి, యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సభ్యులు అడ్వకేట్ శ్రీధర్ రెడ్డి,జిల్లా క్రీడా సంఘాల ప్రతినిధులు,కర్నూలు జిల్లా యోగా సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## కొలువుదీరిన గణనాథులు

హోళగుంద, సెప్టెంబర్ 19, (మనం న్యూస్): వినాయక చవితి పర్వ దినాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం అయిదు గంటల నుండి హోళగుంద పట్టణ మరియు మండల పరిధిలో గణపయ్యలను మండపాలలో కొలువుదీర్చారు. మండపాలకు మామిడి తోరణాలు కట్టి రంగురంగుల విద్యుత్ కాంతుల నడుమ వేద పండితులు మంత్రోచ్చారణలతో అభిషేకాలు చేసి, పిండివంటలు నైవేద్యంగా పెట్టి, గణపతులను భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు జరిపి మండపాలలో కొలువుదీర్చారు. వినాయకుడి పండుగను ఊరూర,వాడవాడలా కనుల పండుగగా పండుగను ప్రజలు జరుపుకుంటున్నారు. ఎటువంటి అవాంతరాలు, విఘ్నాలు లేకుండా చల్లగా చూడాలని మంచివర్షాలు కురిసి పంటలు పండి ప్రజలు, రైతులు, వ్యాపారస్తులు అందరూ బాగుండాలని, కరువు కాటకాల నుండి ప్రకతి వైపరీత్యాల నుండి కాపాడాలని ఆ గణపయ్యను హోళగుంద మండల,పట్టణ ప్రజలు పూజలు నిర్వహిస్తున్నారు. వైభవంగా వినాయక చవితి వేడుకలుమండల కేంద్రం హోళగుందతో పాటు మండల పరిధిలోని గ్రామాలలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని వినాయక మిత్ర మండలి సభ్యులు ఆధ్వర్యంలో వినాయక మండపాలను ఏర్పాటు చేసి వినాయకుడిని ప్రతిష్టించి భక్తులు, యువకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి ఏటా భాద్రపద మాసంలో వినాయక చవితి సందర్భంగా మండల కేంద్రం హోళగుందలో 26 చోట్ల, మండల పరిధిలోని అన్ని గ్రామాలలో 68 చోట్ల వినాయకుని ప్రతిష్టించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా హోళగుంద దేవమ్మ దేవాలయం నందు కాణిపాక వినాయకుడికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి మంగళవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా నేడు జరగనున్న నిమజ్జన కార్యక్రమానికి ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు, ఇంచార్జ్ సీఐ రామానుజునులు, హోళగుంద ఎస్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, సర్పంచ్ తనయుడు పంపాపతి ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం, త్రాగునీటి వసతులను కల్పించనున్నారు.

## నిరాహార దీక్షకు జనసేన సంఘీభావం



మంత్రాలయం, సెప్టెంబర్ 19, (మనం న్యూస్) : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ టీడీపీ నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జ్ బి. లక్ష్మన్న మంగళవారం కార్యకర్తలతో కలిసి సంఘీభావం తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, టీడీపీ తో కలిసి చంద్రబాబు జైలు నుంచి విడుదల అయ్యేంత వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులుగా ఎస్ శరత్ కుమార్ ఎన్నిక



కర్నూలు, సెప్టెం బర్ 19, మనం న్యూస్ : అఖిల భార త విద్యార్థి సమా ఖ్య (ఏఐ ఎస్ఎఫ్) రాష్ట్ర సమితి సభ్య లుగా కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులుగా బా ధ్యతలు నిర్వహిస్తు న్న ఎస్.శరత్ కుమా ర్ ఎన్నికయ్యారు. సెప్టెం బర్ 15,16 తేదీల్లో నెల్లూరు నగ రంలో జరిగిన రాష్ట్ర నిర్మాణ మహాసభలు నిర్వహించారు.ఈ సభల్లో ఎన్నికైనట్లు తెలిపా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో, జిల్లాలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై పోరాటాలు నిర్వహించేందుకు కషి చేస్తానని అ న్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం 117 జీవోను తెచ్చి పాఠశా లలను విలీనం చేసి, ప్రభుత్వ పాఠశాలలను ఎత్తివేసి, ప్రాథ మిక స్థాయి విద్యార్థులకు విద్యను దూరం చేస్తుందని అన్నా రు.ప్రభుత్వ సంక్షేమ వసతి గహాల్లో స మస్యలు విలయ తాండవం చేస్తున్న పట్టించుకోవడం లేదని అన్నారు. రాష్ట్రం లో అనేక ఉపాధ్యాయ,అధ్యాపక,ప్రొఫెసర్, నాన్ టీచింగ్ పో స్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నా రు. విద్యారంగం సంక్షోభంలో పడుతుందని శాస్త్ర సాంకేతిక రంగాల పరం గా,రాజకీయ రంగాల గురించి ఆ విద్యార్థులను అభివద్ధి పథంలో పాలక ప్రభుత్వాలు తమ పాలసీలు తయా రు చేసే విధంగా మరియు విద్యారంగంలో నెలకొన్న సమ స్యలపై ఏఐఎస్ఎఫ్ నిర్వహించే పోరాటాల్లో కీలకమైన పాత్ర పోషి స్తానని ఆయన తెలిపారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు వైసీపీ మద్దతు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19, : మహిళా రిజర్వేషన్ బిల్లుకు వైసీపీ పూర్తిగా మద్దతు ఇస్తుందని ఆ పార్టీ ఎంపీ మిథున్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం నాడు వైసీపీ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మహిళల కోసం జగన్ పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారు.మహిళలకు నామినేటెడ్ , స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేలా చర్యలు తీసుకు న్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు త్వరగా అమలు అయ్యేలా చూడా లి. మహిళా రిజర్వేషన్ బిల్లుపై లోక్ సభలో 6 గంటల పాటు చర్చ ఉంటుంది. ఈ అంశాలపై నైనా విభేదాలు రావచ్చునేమో కానీ అన్ని పార్టీలు మహిళా రిజర్వేషన్ బిల్లుకు పూర్తి మద్దతు తెలుపుతాయని ఎంపీ మిథున్‌రెడ్డి పేర్కొన్నారు.

# రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తోంది

- గుంతలు పడ్డ రోడ్ల ను ఎమ్మెల్యేతో చూసేందుకు సిద్ధం
- దాందాల్లో భాగం లేదని ప్రమాణం చేయగలవా?
- టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి



మంత్రాలయం , సెప్టెంబర్ 19, మనం న్యూస్ : గుంతలు పడ్డ రోడ్లపై ద్విచక్ర వాహనంపై ఎమ్మెల్యే బాలనాగిరెడ్డితో చూసేందుకు నేను సిద్ధంగా ఉన్నానని టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం స్థానిక రాఘవేంద్ర సర్కిల్లో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగు రైతు సంఘం , జనసేన ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో ఆయన మాట్లాడారు. మేము గొప్ప అని చెప్పుకోవడం మానేసి నియోజకవర్గ అభివద్ధి చేసిందాని గురించి చెప్పాలని కోరారు. మాలపల్లి నుంచి ఎమ్మిగనూరు కు, కోసిగి నుంచి హాల్వికి, ఉరుకుంద నుంచి హాల్వికి గుంతలు పడ్డ రోడ్ల పై ప్రయాణించేందుకు నేను నీతో వచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని నువ్వు రా గలవా అని ప్రశ్నించారు. ఇసుక అక్రమ రవాణా డబ్బులు ఉరుకుంద ఈరన్న దేవాలయం వివిధ టెండర్లలో రూపంలో వచ్చిన డబ్బు, చేపల చెరువుల ద్వారా వచ్చిన డబ్బు, నేను తినలేదు అని ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయం వద్ద ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. పులికనుమ ప్రాజెక్టు నేను చంద్రబాబు నాయుడితో మాట్లాడి నిధులు విడుదల చేయిస్తే నేనే తెచ్చానంటావు. చంద్రబాబు వస్తే వర్షాలు రావు అంటావు, మరీ మీ జగన్ ని మంత్రాలయం పిలిపించి వర్గాలు కురిపించయ్యా! ప్రకతిని కూడా రాజకీయాల్లో వాడుకొని లబ్ది పొందుతున్నారు. కౌతాళం మండలం ఎరిగేర లోనే కాదు అనేక చోట్ల భూ దందా జరిగిందని వివరాలు తన వద్ద ఉన్నాయని తెలిపారు. వ్యక్తిగత విషయాల జోలికి వస్తే నేను కూడా మీదే కాదు మీ కుటుంబ సభ్యుల వ్యక్తిగత జీవితాలను బయటకు తెస్తానని హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడాన్ని ఆపలేరని నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా నేనే గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి నియోజకవర్గ పరిశీలకురాలు శివబాల రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసుల రెడ్డి జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ బి లక్ష్మన్న ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బయటికి వచ్చేవరకు మా పోరాటం ఆగదు

- వర్షంలోనూ కొనసాగిన బాబు కోసం యువత దీక్ష
- చంద్రబాబు తో మేము సైతం
- తెలుగు యువత, తెలుగునాడు విద్యార్థి సమాఖ్య
- చంద్రబాబు నాయుడు
- తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి




మంత్రాలయం, సెప్టెంబర్ 19, మనం న్యూస్ : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా యువత చేపట్టిన రిలే నిరాహార దీక్ష వర్గంలోనూ కొనసాగింది. సోమవారం చంద్రబాబుకు మద్దతు గా మేము సైతం అంటూ నియోజకవర్గ ఇన్చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి అధ్వర్యంలో తెలుగు యువత, తెలుగునాడు విద్యార్థి సమాఖ్య సంఘాల యువత మేము సై తం 6 వ రోజు రీలే నిరహర దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటి రంగంలో, సాఫ్ట్ వేర్ రంగంలో యువతకు ఉపాధి అ వకాశాలు కల్పించిన విజన్ ఉన్న మహా నేత చంద్రబాబు అని కొనియాడారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో అక్రమంగా అరెస్టు చేసిన చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పాలకుర్తి తిక్కారెడ్డి గారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు బయటికి వచ్చే వరకు మా పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ దీక్షకు మద్దతుగా నియోజకవర్గ పరిశీలకురాలు శ్రీమతి శివబాల టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి, బిసి సెల్ అధ్యక్షులు మాధవరం అమర్నత్ రెడ్డి, కోసిగి మండలం కన్వీనర్ జ్ఞానేష్ తదితరులు పూలమాలలు వేసి సంఘీభావం తెలియజేశారు. తెలుగు యువత కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి, నియోజకవర్గం అధ్యక్షులు బాపురం సుదీర్ రెడ్డి, టి యన్ యస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చూడి శివ మూర్తి, టి యన్ యస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామంజినేయులు, నియోజకవర్గం అధ్యక్షులు శంకర్ నాయక్, కోసిగి మండలం తెలుగు యువత అధ్యక్షులు నాడిగేని మహదేవ్, మంత్రాలయం మండలం అధ్యక్షులు మాధవరం సాయికుమార్, కౌతాళం మండలం అధ్యక్షులు దోడ్డన్న గౌడ్, ఐ టిడిపి నియోజకవర్గం అధ్యక్షులు సల్మాన్ రాజు,వక్రాని కష్ణా, భూంపల్లి నీలకంఠ, రామచంద్ర నాయుడు,లక్ష్మారి చిదానంద, దుద్ది నాగేష్, బసలదోడ్డి క్రిష్ణ, పెద్ద భూంపల్లి హనుమంతు, రామకష్ణ, చిలకలడోణ బసవరాజు, శివకుమార్, బెళగల్ నాగరాజు, సీతారాముడు, చిన్న తుంబళం శివ, దోడ్డి రామంజినేయులు, రంగాపురం చిన్న, చింతకుంట రామయ్య, కంపాడు హనుమన్న,పల్లెపాడు శేఖర్, నరసయ్య, కోసిగి రాజశేఖర్, తిప్పలదోడ్డి శ్రీరాములు, మైబు, వగరూరు లింగప్ప,అగసునూరు అంజినిరెడ్డి, మహదేవ్, దోడ్డి గడ్డం వీరేష్, అన్ని గ్రామాలు యువత దీక్ష లో కుర్చున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలిపిన తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప డేని, తెలుగు రైతు జిల్లా ప్రదాన కార్యదర్శి వెంకటపతి రాజు,బిసి సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న,చిన్న భూంపల్లి మాజీ సర్పంచ్ నరసింహులు, జంపాపురం మాజీ సర్పంచ్ క్రిష్ణ రెడ్డి, పెద్ద భూంపల్లి జనార్ధన్, నాడిగేని వీరారెడ్డి, యస్ సి సెల్ సీనియర్ నాయకులు మారేప్ప, యోబు, ఉరుకుంద సురేంద్ర, బెళగల్ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ రామయ్య, గుండేష్, ఉసేని, తెలుగు యువత కర్నూలు జిల్లా మీడియా కోర్డినేటర్ విజయ రామిరెడ్డి, పవన్ కూమర్, యంపిటిసి సభ్యులు వెంకటేశ్వర్లు, వట్టేప్ప గారి నరసింహు లు, మేకల నరసింహులు, ఐటిడిపి మంజునాత్ డేని, దుద్ది ఉసేని, షఫి, దోడ్డి రంగారెడ్డి, శ్యామ్ సందర్, తదితరులు పాల్గొన్నారు.

## మొదలైన రేమట గ్రామ రోడ్డు నిర్మాణ పనులు


- అధికారులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపిన ఆర్వీపీఎస్. రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్



కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 19, మనం న్యూస్ : కర్నూలు మండలంలోని రేమట గ్రామానికి ఎట్టకేలకు రోడ్డు నిర్మాణ పనులు మొదలయ్యాయి రోడ్డు నిర్మాణం కోసం మూడు సంవత్సరాలుగా అనేక ఉద్యమాలు చేసిన రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ కర్నూలు మండలంలోని రేమట గ్రామానికి రహదారి మోకాళ్ళ లోతు గుంతలు ఏర్పడి రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయి అంబులెన్సులు సైతం గ్రామంలోనికి రాని పరిస్థితి ఉండేదని, రేమట గ్రామానికి రోడ్డుపై ప్రయాణించాలంటే ప్రయాణికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడటమే గాక అనారోగ్యాలకు గురైన సందర్భాలు ప్రమాదాలు జరిగి గాయాలపాలె సందర్భాలు ఉన్నాయని రాయలసీమ విద్యార్థి పోరాట సమితి గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపట్టాలని దశలవారీగా ఉద్యమాలను చేసిందని అందులో భాగంగానే ఆర్థిక శాఖ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి,కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్,జిల్లా కలెక్టర్ సజన,ఆర్ అండ్ బి అధికారులు నాగరాజు, సురేష్ బాబు లను అనేకసార్లు కలిసి విన్నవించామని అన్నారు స్పందించిన అధికారులు,ప్రజాప్రతినిధులు రేమట గ్రామానికి నేడు రోడ్డు నిర్మాణం చేపట్టడం సంతోషదాయకమని అధికారులకు ప్రజాప్రతినిధులకు కతజ్ఞతలు తెలియజేశారు వీలైనంత త్వరగా రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు,రోడ్డు నిర్మాణం కోసం పనిచేసిన గ్రామ పెద్దలకు, గ్రామ ప్రజలకు,పార్టీలకు,ప్రజా సంఘాలకు కతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాయలసీమ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుంకన్న, రాయలసీమ విద్యార్థి పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అశోక్, కిరణ్, వసంత్ కుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు తప్పు చెయ్యరు

- స్కిల్ కేసులో న్యాయం చంద్రబాబు వైపే
- తెదేపా కర్నూలు అసెంబ్లీ ఇంఛార్జ్ టి.జి.భరత్



కర్నూలు, సెప్టెంబర్ 19, మనం న్యూస్: స్కిల్ డెవలప్మెంట్ కేసులో న్యాయం చంద్రబాబు వైపే ఉంటుందని కర్నూలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. నగరంలోని 5 వ వార్డు చిత్తారి వీధిలో ఆయన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ఇంటింటికీ వెళ్లి ప్రజలను క లిశారు. చం ద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజలకు వివరించి వారితో ఆయ నకు మద్దతుగా సంతకాల సేకరణ చేపట్టారు. చం ద్రబాబు అరెస్టుపై ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుంద ని టిజి భరత్ చెప్పారు. అక్రమ సంపాదన చంద్రబాబు నా యుడుకి అవసరం లేదన్నారు. అభివృద్ధి అంటేనే చంద్రబాబు పేరు గుర్తొస్తుందని.. అలాంటి నాయకుడిని ఆధారాలు లేకుండా అరెస్టు చేయడం తగదన్నారు. నిత్యం రాష్ట్ర ప్రజల బాగు కోరుకునే నేత చంద్రబాబు అని టిజి భరత్ పేర్కొన్నారు. ఇంటింటికి వెళ్లి టిడిపి సూపర్ 6 పథకాల గురించి ప్రజలకు వివ రించినట్లు భరత్ తెలిపారు. తమ ప్రభుత్వం వస్తే ప్రజ లకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. సామాన్యుల భ విష్యత్తు మారాలంటే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభు త్వం అధికారంలో కి రావాలని చెప్పారు. ఇక కర్నూలు ప్రజ లకు మంచి జరగా లంటే తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కర్నూల్లో తా ను ఎమ్మెల్యే, రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు బాలు, చెన్న రెడ్డి , రాజ్యలక్ష్మి, సురేష్, నాగరాజు, ఇంద్రజ, అంజి, సికిందర్, షఫీ ఉల్లా, లలితమ్మ, సుశీలమ్మ, పాల్గొన్నారు..

# సీఎం వై.ఎస్.జగన్‌కు ఘన స్వాగతం





కర్నూలు/ఓర్వకల్లు, సెప్టెంబర్ 19, మనం న్యూస్ : మంగళవారం ఉదయం తిరుపతి రేణిగుంట ఎయిర్ పోర్ట్ నుండి ప్రత్యేక విమానంలో ఓర్వకల్లు ఎయిర్ పోర్టుకు ఉదయం 10.10 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి చేరుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్, ఇరిగేషన్ శాఖ మంత్రి అంబటి రాంబాబు, కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, జిల్లా కలెక్టర్ డా.జి.సజన, డిఐజి సెంథిల్ కుమార్, పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్, శ్రీశైలం శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే తోగురు ఆర్థర్, కోడుమూరు శాసనసభ్యులు డా.సుధాకర్, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్ తదితరులు స్వాగతం పలికారు.

తిరుగు ప్రయాణం : కర్నూలు జిల్లా కష్ణగిరి మండలం ఆలంకొండ వద్ద రూ.253.72 కోట్ల వ్యయంతో ఆలంకొండ వద్ద చేపట్టిన ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించే కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకొని ఆలంకొండ హెలిప్యాడ్ నుంచి హెలికాప్టర్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ కు మధ్యాహ్నం 2.23 గంటలకు చేరుకున్నారు, అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ నుంచి గన్నవరం ఎయిర్పోర్ట్‌కి రాష్ట్ర ముఖ్యమంత్రి తిరుగు ప్రయాణమయ్యారు. తిరుగు ప్రయాణంలో కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం,ఎమ్మెల్సీ రామ్ సుబ్బారెడ్డి, జిల్లా కలెక్టర్ డా.జి.సజన, డిఐజి సెంథిల్ కుమార్, నగర మేయర్ బివై.రామయ్య,జిల్లా ఎస్పీ జి.కష్ణకాంత్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, అధికారులు కలిసి ఘన వీడ్కోలు పలికారు.

# నేడు కేబినేట్ భేటీ

- అసెంబ్లీ సమావేశాలపై చర్చించే ఛాన్స్

అమరావతి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధ్యక్షతన ఏపీ కేబినెట్ సమావేశం బుధవారం అమరావతిలో జరగనుంది. వెలగపూడి సచివాలయంలోని ఫస్ట్ ఫ్లోర్ కేబినెట్ హాల్‌లో ఈ సమావేశం జరగనుంది. ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధ్యక్షతన ఈ కేబినెట్ భేటీ ప్రారంభం కానుంది. ఈ సమావేశంలో కీలక అంశాలపై మంత్రి మండలి నిర్ణయం తీసుకోనుంది. వర్షాకాల అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై కేబినెట్ చర్చించనుంది. ఈ నెల 21 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. 21 నుంచి ఐదురోజులపాటు ఈ సమావేశాలు జరుగతాయి. ఐదు రోజులుపాటే జరుగుతాయా మరికొన్ని రోజులు పొడిగించాలా అనేదానిపై కూడా కేబినెట్‌లో చర్చిస్తారు. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ బిల్లుతో పాటు పలు కీలక బిల్లులను అసెంబ్లీలో ప్రవేశ పెట్టే అవకాశం ఉంది. నెల 21 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. 21న ఉద యం 9 గంటలకు శాసనసభ, 10 గంటలకు శాసన మండలి సమాశాలు మొదలవ్వనున్నాయి. అయిదు రోజులపాటు శాసనసభ సమావేశాలు కొనసాగనున్నట్లు తెలుస్తోంది. అవసరాన్ని బట్టి మరో రెండు రోజులు పెంచే అవకాశముంది. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ బిల్లును ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నట్టు సమాచారం. ఇవే కాకుండా కొన్ని ఆర్డి నెన్సులకు సంబంధించిన బిల్లులు, మరికొన్ని కొత్త బిల్లులను సమా వేశాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్ సర్కారు రూపొందించిన ప్రతిపాదనపై ఉద్యోగులు ఇటీవల భేటీలో కొన్ని మార్పులను కోరారు. సీఎం నిర్ణయాన్ని బట్టి మంత్రివర్గ ఉపసంఘం ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో మరోసారి భేటీ అయి వీటిని ఖరారు చేయాల్సి ఉంది. మార్పుల అనంతరం వెంటనే పూర్తి చేస్తే ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టడం ఖాయంగానే కనిపిస్తోంది. ఇవే కాకుండా కొన్ని ఆర్డినెన్సులకు సంబంధించిన బిల్లులు, మరికొన్ని కొత్త బిల్లులను సమావేశాల్లో ఏపీ సర్కారు ప్రవేశపెట్టనుంది. బిల్లులతో పాటు కీలకాంశాలపై ప్రస్తావన సభలో వచ్చే ఛాన్స్ ఉంది. సీఎం విశాఖకు తరలి వెళ్లే అంశంపై సభలో చర్చకు వచ్చే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాల వేదికగా చంద్రబాబుపై కేసులను ప్రస్తావించడానికి వైఎస్సార్సీఎల్పీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. సీఎం జగన్ ఢిల్లీ వెళ్లనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షాలతో అపాయింట్ మెంట్ల కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా పార్లమెంట్ సమవేశాలతో బిజీగా ఉన్నారు. దీంతో ఇంకా అపాయింట్మెంట్లు ఖరారు కాలేదు. అసెంబ్లీ సమావేశాల సమయంలో ... అపాయింట్‌మెంట్లు దొరికితే వెళ్లి వచ్చే అవకాశం ఉందని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.

## ఈడెన్ గార్డెన్స్‌కు కొత్త కళ..

### ఎంత చూడముచ్చటగా ఉందంటే..!




ప్రపంచ కప్ పోటీలకు ఇంకా పదిహేను రోజులే ఉంది. దాంతో, ఐసీసీ, బీసీసీఐ ఈ మెగాటోర్నీకి అన్ని ఏర్పాట్లు చేస్తున్నాయి. అంతేకాదు ఈ పోటీలకు ఆతిథ్యం ఇస్తున్న ప్రధాన స్టేడియాల మరమ్మతు ప్రక్రియ పూర్తికావొచ్చింది. ప్రపంచ కప్ స్టేడియాల్లో ఒకటైన కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియం ఇప్పుడు కొత్త సొబగులతో తళుక్కుమంటోంది. డ్రెస్సింగ్ రూమ్ నుంచి ప్రేక్షకులు కూర్చొనే కుర్చీల వరకు అంతా అందంగా తీర్దిదిద్దారు. బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ మరమ్మతు పనులను పర్యవేక్షించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ స్టేడియం కొత్త లుక్ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.

ఒక నాకౌట్ మ్యాచ్తో కలిపి ఐదు ప్రపంచ కప్ మ్యాచ్లకు ఈడెన్ గార్డెన్స్ ఆతిథ్యం ఇస్తోంది. నెదర్లాండ్స్ - బంగ్లాదేశ్, పాకిస్థాన్ - బంగ్లాదేశ్, భారత్ - దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ - పాకిస్థాన్ మ్యాచ్లు ఈ స్టేడియంలో జరుగనున్నాయి. నవంబర్ 16న ఇదే గ్రౌండ్లో రెండో సెమీ ఫైనల్ పోటీ నిర్వహించనున్నారు.

### 12 ఏళ్ల తర్వాత..

అక్టోబర్ 5 నుంచి భారత్లో వరల్ కప్ మొదలవ్వనుంది. 12 ఏళ్ల తర్వాత స్వదేశంలో జరుగుతున్న ఈ మెగా టోర్నీ కోసం అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. 2011లో ధోనీ సారథ్యంలోని టీమిండియా ప్రపంచ కప్ ట్రోఫీని అందుకుంది. ఆ తర్వాత 2013 లో చాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలి చింది. అప్పటి నుంచి వరల్ కప్ ట్రోఫీని మాత్రం ముద్దాడలేకపోయింది. దాంతో, రోహిత్ శర్మ బృందం ఈసారి సొంత గడ్డపై చాంపియన్‌గా అవతరించాలనే పట్టుదలతో ఉంది.





## ఉప్పల్‌లో పాకిస్థాన్, న్యూజిలాండ్ వామప్ మ్యాచ్..

### అభిమానులకు నో ఎంట్రీ..?

హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వన్డే ప్రపంచ కప్ పోటీలకు సిద్ధమవుతోంది. టోర్నీ ప్రారంభానికి ముందు సెప్టెంబర్ 29న పాకిస్థాన్, న్యూజిలాండ్ జట్లు ఈ గ్రౌండ్‌లో వామప్ మ్యాచ్ ఆడనున్నాయి. దాంతో, ఇప్పటికే అభిమానులు టికెట్లు బుక్ చేసుకున్నారు. అయితే.. వాళ్లందరికీ బీసీసీఐ షాకింగ్ న్యూస్ చెప్పింది. ఈ మ్యాచ్కు ఎవరినీ అనుమతించడం లేదని స్పష్టం చేసింది. భద్రతా కారణాల రీత్యా ప్రేక్షకులు లేకుండానే పాక్, కివీస్ మ్యాచ్ జరుగనుందని ఓ ప్రకటనలో తెలిపింది. అంతేకాదు టికెట్లు కొన్నవాళ్లకు డబ్బులు తిరిగి ఇవ్వాల్సిందిగా బుక్‌మైషో యాజమాన్యాన్ని ఆదేశించింది. 'పాకిస్థాన్, న్యూజిలాండ్ వామప్ మ్యాచ్కు ప్రేక్షకులకు అనుమతి లేదు. టికెట్లు బుక్ చేసుకున్నవాళ్లకు డబ్బులు తిరిగి చెల్లిస్తాం' అని బీసీసీఐ వెల్లడించింది. సెప్టెంబర్ 28న వినాయక నిమజ్జనం, మిలాన్ ఉన్ నబీ వంటి పండుగలు ఉన్నాయి. అందుకని పూర్తి స్థాయిలో భద్రత కల్పించలేమని హైదరాబాద్ పోలీసులు బీసీసీఐకి తేల్చి చెప్పారు. దాంతో, వేరే దారిలేక ఫ్యాన్స్ లేకుండానే ఖాళీ స్టేడియంలో మ్యాచ్ ఆడించాలని నిర్ణయం తీసుకున్నారు. ఉప్పల్లోని రాజీవ్ గాంధీ స్టేడియంలో అక్టోబర్ 9, 10న వరుస తేదీల్లో మ్యాచ్లు ఉన్నాయి. దాంతో, తేదీలు మార్చాలని బీసీసీఐకి హెచ్సీఏ లెటర్ రాసింది. కానీ, షెడ్యూల్ మార్చే ప్రసక్తే లేదని బీసీసీఐ తేల్చి చెప్పింది.

### ధోనీ సారథ్యంలో..

అక్టోబర్ 5 నుంచి భారత గడ్డపై వరల్డ్ కప్ మొదలవ్వనుంది. 12 ఏళ్ల తర్వాత స్వదేశంలో జరుగుతున్న ఈ మెగా టోర్నీ కోసం అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. 2011లో ఎంఎస్ ధోనీ సారథ్యంలోని టీమిండియా ప్రపంచ కప్ ట్రోఫీని అందుకుంది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన ఫైనల్లో శ్రీలంకను చిత్తు చేసి కప్పు ఎగరేసుకుపోయింది. అయితే.. అప్పటి నుంచి వరల్ కప్ ట్రోఫీని మాత్రం ముద్దాడలేకపోయింది. దాంతో, రోహిత్ శర్మ బృందం ఈసారి సొంత గడ్డపై చాంపియన్‌గా అవతరించాలనే పట్టుదలతో ఉంది.



## ప్రపంచకప్ నెగ్గేందుకు భారత్ సిద్ధంగా ఉంది ..

### హర్యానా హరికేన్ కపిల్‌దేవ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

పుష్కర కాలం తర్వాత సొంతగడ్డపై జరగనున్న వన్డే ప్రపంచకప్ కోసం టీమ్‌ఇండియా సిద్ధంగా ఉందని భారత మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ అన్నాడు. చాన్నాళ్లుగా జట్టు నిలకడగా రాణిస్తున్నదని.. ప్లేయర్లంతా మంచి లయలో ఉన్నారని ఆయన పేర్కొన్నాడు. 'భారత జట్టు టాప్-4 నిలుస్తుందనుకుంటున్నా. మ్యాచ్ రోజు ప్రదర్శన బట్టే ఫలితాలు ఉంటాయి. కాస్త అదృష్టం కూడా తోడవ్వాలి. మన జట్టు ఫేవరెట్ అని ఇప్పుడే అనడం తొందరపాటు అవుతుంది. అయితే మన టీమ్ బలంగా ఉందనేది మాత్రం వాస్తవం. వరల్ కప్ నెగ్గేందుకు టీమ్‌ఇండియా సిద్ధంగా ఉంది. ఆట పట్ల వారి అంకితభావం, కఠోర శ్రమ దీన్ని తెలియ చేస్తున్నది' అని కపిల్ దేవ్ పేర్కొన్నాడు. ప్రస్తుతం ప్రపంచ క్రికెట్లో భారత్ బౌలింగ్ దళం అత్యంత పటిష్టంగా ఉందని ఈ మాజీ ఆల్రౌండర్ అన్నాడు. 'ఆసియాకప్ ఫైనల్లో మహమ్మద్ సిరాజ్ చాలా బాగా బౌలింగ్ చేశాడు. ఒక మ్యాచ్లో మొత్తం 10 వికెట్లు పేస్ బౌలర్లే పడగొట్టడం చాలా ఆనందంగా ఉంది. ఒకప్పుడు వికెట్లు పడగొట్టేందుకు మన జట్టు స్పిన్నర్లను ఆశ్రయించేది. కానీ ఇప్పుడు ఆ అవసరం లేకుండా పోయిందంటే మన టీమ్ మెరుగైనట్లే' అని కపిల్ వెల్లడించాడు. వరల్డ్కప్ వంటి మెగాటోర్నీకి ముందు ఆటగాళ్ల సన్నద్ధత పాటు ఫిట్నెస్ కూడా చాలా ముఖ్యమని కపిల్‌దేవ్ అభిప్రాయపడ్డాడు. శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్ గాయాల పాలవడాన్ని ప్రస్తావించిన హర్యానా హరికేన్ ప్రస్తుతం అంతర్జాతీయ క్రికెట్‌లో ఫిట్‌నెస్‌ది ప్రధాన పాత్ర అని అన్నాడు.

## సల్మాన్‌ఖాన్‌తో సమంత రొమాన్స్





ఇటీవలే ఖుషి సినిమాతో సూపర్ హిట్‌ను ఖాతాలో వేసుకుంది సమంత. శివనిర్వాణ దర్శకత్వంలో విజయ్ దేవరకొండ హీరోగా రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ జోనర్లో తెరకెక్కిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. ఇదిలా ఉంటే ఇప్పుడు సమంతకు సంబంధించిన ఇంట్రెస్టింగ్ వార్త ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. తమిళ దర్శకుడు విష్ణు వర్ధన్ బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్‌తో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీని ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్పై కరణ్ జోహార్ తెరకెక్కించనున్నాడు. ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనే దానిపై ముందుగా వచ్చిన వార్తలే నిజమయ్యాయి. మేకర్స్ ఈ చిత్రంలో ఫీమేల్ లీడ్ రోల్ కోసం సమంతను ఫైనల్ చేశారని తాజా సమాచారం. నవంబర్ లేదా డిసెంబర్లో ఈ సినిమా సెట్స్‌పైకి వెళ్లనుంది. తొలిసారి సల్మాన్‌ఖాన్, సమంత కాంబోలో సినిమా వస్తుందని తెలియడంతో ఎక్సయిటింగుకు లోనవుతున్నారు మూవీ లవర్స్. సమంత ఇటీవలే బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్‌తో కలిసి నటిస్తున్న సిటడెల్ వెబ్ సిరీస్ను పూర్తి చేసింది. ఈ ప్రాజెక్ట్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రీమియర్ కానుంది. సల్మాన్ ఖాన్ ప్రస్తుతం టైగర్ ఫ్రాంచైజీలో వస్తున్న టైగర్ 3తో బిజీగా ఉన్నాడు. మనీశ్ శర్మ దర్శకత్వంలో వస్తోన్న ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కత్రినాకైఫ్ హీరోయిన్‌గా నటి స్తోంది. షారుఖ్ ఖాన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. దేశభక్తి ప్రధాన ఇతివృత్తంతో రాబో తున్న ఈ సినిమాను తెలుగు, తమిళ భాషల్లో కూడా విడు దల చేసేందుకు యశ్ రాజ్ ఫిలిం ప్లాన్ చేస్తోంది. ఈ చిత్రాన్ని నవంబర్ 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీలో ఇమ్రాన్ హాష్మీ విలన్‌గా నటిస్తుండగా.. అశుతోష్ రాణా, అను ప్రియా గోయెంకా, రిద్ధి డోగ్రా, అంగద్ బేడి కీలక పాత్రలు పోషిస్తున్నారు.

మనం సినిమా
manamcinema

## విజయ్ ఆంటోనీ కుమార్తె ఆత్మహత్య



హీరో విజయ్ ఆంటోనీ ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన పెద్ద కుమార్తె మీరా (16) ఆత్మహత్య చేసుకోవడం అందర్నీ షాక్‌కి గురి చేసింది. చెన్నైలోని నివాసంలో మంగళవారం తెల్లవారు జామున 3 గంటలకు మీరా ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. ఉదయాన్నే ఇంట్లో వాళ్లు చూసేసరికి ఆమె ఉరేసుకుని కనిపించింది. వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను హాస్పిటల్‌కు తరలించారు. కానీ అప్పటికే మీరా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. చెన్నైలోని ఓ ప్రైవేటు పాఠశాలలో మీరా 12వ తరగతి చదువుతోంది. మీరా ఎందుకు ఆత్మహత్య చేసుకుంది అనే విషయాలు తెలియాల్సి ఉంది. ఇప్పుడున్న సమాచారం ప్రకారం ఆమె తీవ్రమైన ఒత్తిడితోనే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. విజయ్ ఆంటోనీ నిర్మాత అయిన ఫాతిమాను 2006లో వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. ఇప్పుడు పెద్ద కుమార్తె ఆత్మహత్య చేసుకోవడంతో ఆయన కుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## యాక్షన్ అవతార్‌లో కృతిసనన్..



బాలీవుడ్ యాక్టర్ టైగర్ ష్రాఫ్ హీరోగా నటిస్తున్న చిత్రం గణపథ్. కృతిసనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. 'గణపథ్' సినిమాలో నటిస్తున్నారు. స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వికాస్‌భల్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా మేకర్స్ గణేశ్ చతుర్థిని పురస్కరించుకొని కృతిసనన్ ఫస్ట్ లుక్ పోస్టర్ను విడుదల చేశారు. కృతిసనన్ ఫుల్ యాక్షన్ అవతార్లో కనిపిస్తూ.. సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఇప్పటికే మేకర్స్ విడుదల చేసిన గణపథ్ ఫస్ట్ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్, రెహమాన్, జమీల్ ఖాన్, గిరీష్ కులకర్ణి, శ్రుతి మీనన్, జియాద్ బక్రీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. గుడ్ కో, పూజా ఎంటర్టైన్మెంట్ బ్యానర్లపై తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని అక్టోబర్ 20న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. విశాల్ మిశ్రా ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.




## నాగచైతన్యకు జోడీగా ఫిదా ..?

యువ నటుడు అక్కినేని నాగచైతన్య హీరోగా చందూ మొండేటి దర్శకత్వంలో ఒక మూవీ మాస్ రస్టిక్ లవ్, యాక్షన్ ఎంటర్టైనర్ రూపొందనున్న విషయం తెలిసిందే. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మాతగా ఎన్‌సీ 23 వర్కింగ్ టైటిల్ తో రూపొందనున్న ఈ మూవీ ఇటీవల అనౌన్స్‌మెంట్ దగ్గరి నుండి అందరిలో మంచి హైప్ ఏర్పరిచింది. ఇందులో నాగచైతన్య మత్స్యకారుడి పాత్ర చేస్తుండగా ఆయనకు జోడీగా యువ నటి సాయి పల్లవి నటించనున్నారు. కాగా హీరోయిన్‌కి సంబంధించి మేకర్స్ ఒక చిన్న వీడియో బైట్‌ని రిలీజ్ చేసారు. అందులో సాయి పల్లవి పేస్‌ని రివీల్ చేయనప్పటికీ పక్కాగా అది ఆమే అని తెలుస్తోంది. అయితే దీనిపై వారి నుండి ప్రకటన అతి త్వరలో రానుంది. కాగా ఈ మూవీని శ్రీకాకుళం, విశాఖపట్నం, ఆమదాలవలస, గుజరాత్ వంటి ప్రాంతాల్లో గ్రాండ్‌గా తెరకెక్కించనున్నారు. అలానే ఎన్‌సీ 23కి సంబందించిన మరిన్ని వివరాలు అతి త్వరలో వెల్లడి కానున్నాయి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.